# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 09-5-2024 | సంపుటి: 17 | సంచిక: 59 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిధులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## ఓవర్సీస్ ఛైర్మన్ శ్యామ్‌పిట్రోడా రాజీనామా

**వెంటనే ఆమోదించిన మల్లికార్జున ఖర్గే**
**వివాదాస్పద వ్యాఖ్యలతో చేటు తెచ్చిన పిట్రోడా**



న్యూఢిల్లీ,మే8:
ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ ఓవర్సీస్ ఛైర్మన్ మిగతా 2లో..

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

**అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన**



నిజామాబాద్,మే8 : ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో కల్లాల్లోనే ధాన్యం కుప్పలు పేరుకుపోతున్నాయి. ఇటీవలి వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధానన్యం వర్షం ధాటికి కొట్టుకు పోయింది. ఇదంతా మార్కెట్ సిబ్బంది నిర్లక్ష్యం జరిగిందే తప్ప మరోటి కాదు. ధాన్యం రాగానే వెంటనే మిగతా 2లో..



# ఉత్తరాది రైతులు మోడీ మెడలువంచారు

అలాగే మన రైతులు కూడా బిజెపికి బుద్ధిచెప్పాలి

పసుపు బోర్డు పేరుతో అర్వింద్ అబద్ధాలు

పదేపదే అబద్ధాలు చెప్పడంలో మోడీ దిట్ట

రాముడి పేరుతో రాజకీయాలు సహించేది లేదు

**ఆర్మూర్ కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

ఆర్మూర్,మే8:
పంజాబ్, హరియాణా రైతులు మోదీ మెడలు వంచి నల్లచట్టాలు రద్దు చేయించారని, నిజామాబాద్.. ఆర్మూర్ రైతులు అదేబాటలో నడవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్మూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో భాజపా, భారాసపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు ఇచ్చిన హామీలను ఆ తర్వాత కవిత మరిచారని విమర్శించారు. పసుపుబోర్డు తెస్తానని చెప్పిన ధర్మపురి అర్వింద్ కూడా మోసం చేశారన్నారు. మిగతా 12లో..

# కాంతించని 'అరుణ' కిరణాలు!!

## సర్వేలలో పడిపోతున్న బిజేపి గ్రాఫ్ !?

- డీకే అరుణ గెలుపు అంతా సులభమెనా.?
- నువ్వా-నేనా?.. అంటూ దూసుకుపోతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు
- కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్యే తీవ్రపోటీ
- సర్వేలకు భిన్నంగా పాలమూరులో రాజకీయ కదలికలు



**పాలమూరులో నువ్వా నేనా అంటూ కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు వంశీ మన్నే దూసుకుపోతున్నారు. పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన కొత్తలో పాలమూరులో డీకే అరుణదే విజయం అంటూ పలు సర్వేలు వెల్లడించాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే నేడు ఆ పరిస్థితులకు బీటలు వారాయి దీంతో డీకే అరుణ గెలుపు అంత సులువుగా లేదని రాజకియ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డీకే అరుణ కు దీటుగా ఎడు మంది ఎమ్మెల్యేల అండతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆహ్వానితులు పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి దూకుడు పెంచి విస్తృతంగా ప్రచారం చేస్తు ఎన్నికల బరిలో గట్టి పోటీ ఇస్తున్నారు. రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగ సవరణ మొదలైన అంశాలను ముందుకు తెస్తూ బిజెపి పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ వంశీ ముందుకు వెళ్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ బలంగా వున్న పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం లో సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి సైతం అలుపెరగకుండా ప్రతి నిత్యం పల్లె పల్లె తిరుగుతూ ప్రచారం సాగిస్తున్నారు. తన ఫార్మా కంపెనీల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి కల్పించి వారికి అండగా నిలిచాడు. మంచి వ్యక్తిగా పేరు ఉన్న మన్నె శ్రీనివాస్ రెడ్డి కుళ్లు రాజకీయాలను అంటపట్టించుకోకుండా తనదైన శైలితో ప్రచారం కొనసాగిస్తున్నారు. దీంతో పాలమూరు పార్లమెంటు నియోకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ బీ.ఆర్.ఎస్ పార్టీల మధ్యనే గట్టి పోటీ నెలకొంది.**

మహబూబ్ నగర్ మే 8
( ప్రజా జ్యోతి బ్యూరో ) :

**అతి నమ్మకం కొంప ముంచనుందా.!**

ఎ నిమిషానికి ఏమీ జరుగునో ఎవరుహించేదరు.. ఓవర్ కాన్ఫిడెన్స్, అతి నమ్మకం ఒక్కోసారి కొంపనే ముంచుతుంది. చివరి నిమిషంలో కూడా ఏదైనా కావచ్చు, జరగావచ్చు. ఏమో గుర్రం కూడా ఎగరా వచ్చు... అన్నట్లు ఓటరు దేవుళ్ళ వేటు ఎవరిమీద పడనుందో ఎవరిని అందలం ఎక్కిస్తారో ఎవరిని తొక్కుతారో తెలీదు. పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు ఆచితూచి అడుగులు వేయడం మొదటి నుంచి అలవాటే. అందుకు నిదర్శనం గత పార్లమెంటు ఎన్నికల ఫలితాలే చెబుతున్నాయి. చెట్టు పెరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లు జిల్లాలో బిజెపి ఓటు బ్యాంకు చాలా స్వల్పంగా వున్నా కేంద్రంలో మోదీ పాలమూరులో అరుణ అంటూ ఎన్నికలలో ప్రచారం కొనసాగిస్తున్నారు. అతి నమ్మకంతో ప్రచారం కొనసాగిస్తున్నా పార్టీలో ముఖ్య సీనియర్ నాయకులను పక్కన పెట్టీ మరీ తన కొంతారి కి చెందిన వారికే ప్రాధాన్యతను ఇస్తూ వెళ్ళడం వల్ల ఆయా నాయకులు పలు సందర్భాలలో తమ పట్ల జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూనే వున్నారు. ఇదంతా ఒక ఎత్తయితే పెట్టిన ఖర్చుల కోసం వెళితే కూతురు పెట్టే మిగతా 12లో..

## భారీ వర్షంతో బాచుపల్లిలో విషాదం

**గోడకూలిన ఘటనలో ఏడుగురు మృతి**
**ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి**

హైదరాబాద్,మే8:
హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. గోడకూలి ఏడుగురు కూలీలు మృతిచెందారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లిలోని మిగతా 12లో..



## రేషన్ కార్డులు.. ఆ తరవాత ఇందిరమ్మ ఇళ్లు

కొంచెం ఓపిక పడితే అన్ని వస్తాయన్న శ్రీదర్ బాబు

గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని పిలుపు

పెద్దపలి,మే8:
రేషన్ కార్డ్ ఇచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కొంత ఓపిక పట్టండని కోరారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. మంథనిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ మిగతా 12లో..

## మరో రెండురోజులు అకాల వర్షాలు

**అప్రమత్తం చేసిన వాతావరణశాఖ**

హైదరాబాద్,మే8:
తీవ్ర ఎండలకు అల్లాడిపోతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఇరు రాష్ట్రాల్లో దట్టమైన మబ్బులు, ఈదురు గాలులతో వాతావరణం చల్లబడింది. ఈ నేపథ్యంలో తెలంగాణ జిల్లాలకు భారత వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీచేసింది. వరుసగా రెండ్రోజులు వేర్వేరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మిగతా 12లో..

# కాంగ్రెస్‌ను సాఫ్ చేద్దాం

**ట్రిపుల్ ఆర్ సినిమా కలెక్షన్లు దాటిన డబుల్ ఆర్ అవినీతి**

- పీ.వి. ని అవమానించిన కాంగ్రెస్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే
- రిజర్వేషన్ల పై కాంగ్రెస్ గందరగోళం సృష్టిస్తుంది
- తెలంగాణను లూటీ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- బీజేపీ నినాదం నేషన్ ఫస్ట్
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నినాదం ఫ్యామిలీ ఫస్ట్
- కరీంనగర్ లో బండి సంజయ్ విజయం ఎప్పుడో ఖరారైంది
- రాజన్నను దర్శించుకొని కోడె మొక్కును సమర్పించిన ప్రధాని
- వేములవాడ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ





వేములవాడ ,మే 8 ,ప్రజా జ్యోతి:-
కాంగ్రెస్ ను తెలంగాణాలో సాఫ్ చేద్దామా... రామ మందిరాన్ని రక్షించుకునేందుకు కాంగ్రెస్ ను సాఫ్ చేద్దామా అంటూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం ఇక్కడికి వచ్చానని ప్రధాని మోదీ తెలిపారు. వేములవాడ రాజన్నను దర్శించుకున్న అనంతరం జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ.. మూడో దశ ఎన్నికల్లో ఇండియా కూటమి మూడో ఫ్యూజ్ పోయిందన్నారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో వేగంగా ముందుకు వెళ్తోందన్నారు. మిగతా 12లో..

## వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

**బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్ అయినట్లే**
**పార్లమెంటులో ఒక్కసీటు కూడా రాదు**
**మోడీ మరోమారు గెలిస్తే.. ఇక నిరంకుశ పాలనే**
**మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్,మే8: వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే గాకుండా, గత పాలకుల అవినీతిపైనా పోరాడుతుందని అన్నారు. ఎన్నికల తరవాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందనిఅన్నారు. హైదరాబాద్ మిగతా 12లో..

## కాంగ్రెస్‌కు ఉగ్రవాద సంస్థల మద్దతు

అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాద చేతుల్లోకి

ఎంపి ధర్మపురి అర్వింద్ హెచ్చరిక

నిజామాబాద్,మే8:
కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశం ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెర్రరిస్ట్ సంస్థలన్నీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించాయని తెలిపారు. ముస్లింలంతా కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని సిమి ( స్టూడెంట్ ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ ఇండియా ) ప్రకటించిందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ధర్మపురి అర్వింద్ మిగతా 12లో..

# ఐదు నెలల్లోనే రాష్ట్రం ఆగమాగం

## అరచేతిలో వైకుంఠం చూపి మోసంచేసిన కాంగ్రెస్

- మహిళలకు బస్సు ప్రయాణంతప్ప ఒక్క హామీనెరవేరలే
- రైతులను, యువకులను, అందర్నీ వంచించిన పార్టీ
- రైతుబంధు కూడా అందరికీ ఇవ్వరని అంటున్నారు
- మోడీతో వీసమెత్తు ప్రయోజనం జరగలేదు
- మనగళం పార్లమెంట్‌లో వినబడాలంటే బిఆర్ఎస్ గెలవాలి
- వెంకట్రామి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- నర్సాపూర్ కార్నర్ మీటింగ్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్
- తెలంగాణకోసం కొట్లాడే పార్టీ బిఆర్ఎస్
- పార్లమెంటులో మనోళ్లు ఉంటేనే హక్కులు సాధిస్తాం
- మల్కాజిగిరిలో రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రచారంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు



మెదక్/మేడ్చల్,మే8:
అరచేతిలో వైకుంఠం చూపించి.. మనల్ని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని తెలిపారు. రైతులను, యువకులను.. అందర్నీ కాంగ్రెస్ పార్టీ వంచించిందని మిగతా 2లో..

## ప్రమాదవశాత్తు సిఎంగా రేవంత్ రెడ్డి

**అబద్దాల ప్రచారంతో విమర్శలు దారుణం**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్,మే8:
సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తూ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గాడిద గుడ్డు పెట్టదు కానీ రేవంత్ రెడ్డి పెట్టించారని విమర్శించారు. ప్రతి పబ్లిక్ మీటింగ్‌లో గాడిద గుడ్డుతో వస్తుంటే.. మిగతా 12లో..



## కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణకు శాపం

**రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన ఘనుడు**

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి,మే8: కేసీఆర్ అవలంబించిన, అప్పులు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేస్తామని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ మిగతా 12లో..

## గాండ్ల సమ్మయ్యకు మద్దతు తెలిపిన వివిధ కుల వృత్తి సంఘాలు

రామకృష్ణాపూర్, మే 8, ప్రజాజ్యోతి:- పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీలో 15 సంవత్సరాల పాటు పనిచేసి వివిధ హోదాలతో పాటు పట్టణ ఇంచార్జిగా కొనసాగిన గాండ్ల సమ్మయ్య పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మంగళవారం రాజీనామా ప్రకటించి, గురువారం



కాంగ్రెస్ పార్టీలో చేరానున్న సంగతి తెలిసిందే. అయన పార్టీ మారుతున్న సందర్భంగా పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంఘం, తెలంగాణ రజక సంఘం (బిజోన్), తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం, సూర్యవంశం ఆరెకటిక సంఘం, వారసంత వస్త్ర ముఠా వ్యాపార సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, హమాలి సంఘం, ఆటో డ్రైవర్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సంఘం, ఆర్కేపీ ఓబీ డ్రైవర్ల కార్మిక సంఘాలు గాండ్ల సమ్మయ్యకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆయా సంఘాల నాయకులు బుధవారం సమ్మయ్య ఇంట్లో ఆయను కలిసి పార్టీని మారనున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. చెన్నూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ సమక్షంలో గాండ్ల సమ్మయ్య గురువారం చేరనున్న సందర్భంగా తామంత ఆయన వెంటే ఉంటూ, తన అడుగుజాడల్లో నడుస్తూ సమ్మయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నామని ఆయా సంఘాల ముఖ్య నాయకులు ముక్తాకంఠంతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల, వృత్తి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నాంచారమ్మ జాతరను విజయవంతం చేయండి

మందమర్రి , మే 08(ప్రజాజ్యోతి) : 800 ఏళ్ల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ జాతరను విజయవంతం చేయాలని ఎరుకల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దుగ్యాల బాపు పిలుపునిచ్చారు.



మందమర్రి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం రామానుజపురం గ్రామంలో ఈనెల 23న నాంచారమ్మ జాతరను జిల్లాలోని ఎరుకల కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ జాతరకు రాష్ట్రంలోని 33 జిల్లాలు, చుట్టుపక్కల నాలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యత కల్పించి భక్తుల సౌకర్యార్థం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లోకిని రవి జిల్లా కోశాధికారి సార్ల సంపత్ మండల అధ్యక్షుడు సార్ల రాజమల్లు మండల ప్రధాన కార్యదర్శి కండ్లి సంజీవ్ ఉపాధ్యక్షులు దుగ్యాల సంపత్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

మందమర్రి , మే 08(ప్రజాజ్యోతి) : ఆదిజాంబవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న మందమర్రి పట్టణం శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పట్టణ ఆదిజాంబవ



సేవా సంఘం నాయకులు కోరారు. బుధవారం మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ విప్ నల్లాల ఓదెలు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లు హాజరవుతారని తెలిపారు. 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బీజేపి.. వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి నమ్మించి మోసం చేసిందని అన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణను బిఆర్ఎస్ పార్టీ కూడా వ్యతిరేకిస్తోందన్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా లేవని, బీజేపీ బిఆర్ఎస్ మాత్రమే నిర్లక్ష్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తుందని అన్నారు. పట్టణ వ్యాప్తంగా మాదిగలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కంబాల రాజనర్సు, ప్రెసిడెంట్ వాసాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్, సెక్రటరీ పోషం, ప్రచార కార్యదర్శి దాసరి ఎల్లారం, రేగుంట రాజన్న, నాయిని శంకర్, సీనియర్ నాయకులు ఆసం కొమరన్న, బచ్చలి భీమన్న, వేల్పుల రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి

ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)
బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ సంగీ త ధర్మపాల్ అమ్మమ్మ, దాన పెల్లి ఎల్లమ్మ ఇటీవల అనారో గ్యంతో మరణించగా ఈ విష యం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శిం చారు. మృతికి గల కారణాల ను అడిగి తెలుసుకుని అధైర్య పడవద్దని సూచించారు.



## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న బెల్లంపల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి రాహుల్

బెల్లంపల్లి మే 8 ప్రజా జ్యోతి
లోక్సభ ఎన్నికలు-2024లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ రోజు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి తహశిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా ఈ నెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. 85 సం॥ల వయస్సు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ శాతాన్ని పెంపొందించేందుకు అన్ని శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో కళాజాత, గోడప్రతులు, ప్రదర్శనల ఇతరత్రా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలలో అవగాహన



కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ రోజున జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

## దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టిన పీఎం మోదీ

### టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం కోదండరాం

బెల్లంపల్లి మే 8 ప్రజా జ్యోతి
రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా పనిచేసిన నరేంద్ర మోదీ దేశంలో రైతుల గోసను పట్టించు కో కుండా బడా కార్పొరేట్ కంపెనీల కొమ్ము కాస్తున్నాడని తెలంగాణ జన సమితి స్టేట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎం



కోదండరాం అన్నారు. బుదవారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణం లోని ఎమ్మెల్యే గడ్డం వినోద్ నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో రైతులకు సంబంధించిన ఐదు లక్షల కోట్ల పంట రుణాలను మాఫీ చేయకుండా కార్పొరేట్ కంపెనీలు బ్యాంకులకు ఉన్న 30 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని ఆయన ఆరోపించారు. దేశంలో నియంతగా వ్యవహరిస్తూ అదానీ,అంభాని లు పదేళ్లకు ముందు ఉన్న రూ.,7.5 లక్షల కోట్ల ఆస్తులను ఒక్కొక్కరి ఆస్తి రూ ,,16 లక్షల కోట్లకు పెరిగేలా వారికి ప్రధాని మోదీ తోడ్పాటు అందించారని విమర్శించారు. దేశం లో ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్నిపరి రక్షి స్తుందనే నమ్మకం తోనే టీజేఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు కోదండ రాం తెలిపారు.పార్ల మెంట్ ఎన్నికల్లో బీ జే పీ ని ప్రజలు మళ్ళీ గెలిపిస్తే దేశం లో అనర్థాలు,అసమానతలు పెరిగి పోతాయని కోదండ రాం పేర్కొన్నారు. బిజెపి బీ జే పీ ని ఓడించేందుకుప్రజలు కంకణ బద్దులు కావాలన్నారు.ఈ సమా వేశం లో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.సీనియర్ జర్నలిస్ట్ ఎం డీ మునీర్ మాట్లాడుతూ బీ జే పీ దేశం లోఅధికారం లోకి వచ్చాక బొగ్గు గనుల ప్రైవేటీ కరణ కు ఊతమిచ్చారని తెలిపారు.మాజీ సీ ఎం కేసీఆర్ సింగరేణి లో 16 బొగ్గు బ్లాకు లు ప్రారంభించాల్సి ఉండగా ఒక్కబొగ్గు గని కూడా ప్రారంభించ లేదన్నారు.మన బొగ్గు బ్లాకు లు మనకు కాకుండా చేసేందుకు ప్రధాని మోదీ విధానాలు అడ్డు ప డు తున్నాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి గెలిపిస్తే సింగరేణి లో కొత్త బొగ్గు గనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.సమావేశం లో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య,టీ జే ఎస్ జిల్లా అధ్యక్షుడు డి బాబన్న,కాంగ్రెస్ నాయకులు బండి ప్రభాకర్ యాదవ్,బొడ్డు నారాయణ,మునిమంద రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఎంపీ సీటు పైనే కాంగ్రెస్ ఫోకస్

### నిర్మల్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల ప్రత్యేక సమావేశం.. హాజరైన డిప్యూటీ సీఎం, తెలంగాణ పార్టీ ఇన్‌చార్జి శ్రేణులకు దిశానిర్దేశం చేసిన భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి సీతక్క

ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ ఎంపీ స్థానంను తప్పకుండా కైవసం చేసుకోవా లన్న



పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ నేతలు నడుం బిగిస్తున్నారు. బిజెపి ఆధీనంలో ఉన్న ఆదిలా బాద్ పార్లమెంటు స్థానం ను ఈసారి తాము చేజిక్కించుకో వాలని ఆ పార్టీ నేతలు తాప త్రాయ పడుతున్నారు. ఇందు లో భాగంగానే ఇదివరకే తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి మూడుసార్లు ఆదిలా బాద్ పార్లమెంట్ పరిధిలో సభ లు సమావేశాలు నిర్వహించా రు. ఒకసారి జాతీయ నాయ కులు అగ్రనేత రాహుల్ గాంధీ సైతం నిర్మల్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను ఎట్టి పరిస్థితుల్లో గెలిపించు కో వాలన్న పట్టుదలతో ఆ నేతలు ఉన్నట్లు స్పష్టమవుతుంది. ఇం దులో భాగంగా తాజాగా బుధ వారం నిర్మల్ లో మరో సమా వేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాట్లు, తెలంగాణ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్సీ, మంత్రి సీతక్క హాజరయ్యారు. పార్లమెంట్ ఎన్నికలు తరుముకొస్తున్న నేప థ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల గెలుపుపై ప్రత్యేక దృష్టిసారించింది. విజయావ కాశాల కోసం వ్యూహాలు రచి స్తోంది. అందులో భాగంగానే నిర్మల్ జిల్లాకేంద్రంలోని ఓ ప్రయివేటు



ఫంక్షన్ హాలులో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధి లోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రె స్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్సీతోపాటు డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అతిథులుగా హాజర య్యారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి సీతక్క నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ తో పాటు నిర్మల్, ఆదిలాబాద్, బోథ్, ముథోల్, ఆసిఫాబాద్ ని యోజకవర్గాల అసెంబ్లీ ఇన్‌చా ర్జీలు కూచాడి శ్రీహరిరావు,కంది శ్రీనివాసరెడ్డి, ఆడే గజేందర్, నా రాయణరావు పటేల్, రేఖా శ్యాంనాయక్, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, రాథోడ్ బాపురావు, కేంద్ర మాజీ మం త్రి, సీనియర్ నాయకులు వేణు గోపాలచారి, విజయడైయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్సీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్కను, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డిని శాలువాతో సత్కరించారు. వా రికి అపూర్వ స్వాగతం పలికా రు.

## బాల్య వివాహాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన

### బాల్యవివాహాలను అరికట్ట డంలో సమాజా పాత్ర కీలకం: బోథ్ ఎస్సై రాములు

నేరడిగొండ మే 8, (ప్రజా జ్యోతి)
నేటి కలియుగ కాల ప్రపంచం లో బాల్యవివాహాలను అరిక ట్టవలసిన బాధ్యత సమాజం నేటి యువత, యువతి, విద్యా వంతులు సామాజిక కార్యకర్త లపై ఉద్యోగుల పై ఉందని బోథ్ ఎస్ఐ రాములు అన్నారు. బు ధవారం బోథ్ మండల కేంద్రం లో రైతు వేదికలో బాల్య వివా హాలు, నిశ్శబ్దం బాల్యవివాహాలతో కలిగి అనార్థాలపై ఏర్పా టు చేసినా అవగాహన కార్యక్ర మంలో బోథ్ ఎస్ఐ రాములు మాట్లాడుతూ బాల్యవివాహాలు వల్ల కలిగే అనార్థాల గురించి స్పష్టంగా వివరిస్తూ మొగ్గకంటే పూవుగా కాసినప్పుడి ఆ పు వ్వు కు అందంగా ఉంటుందని, పెళ్లి చేసుకోబోయే ప్రతి మహిళ యువతీ, యువకులు ముందు గా తమ యొక్క వయసు నిర్ధా రణ చేసుకొని ఒక మంచి ఉన్న త స్థానంలో స్థిరపడి ఉద్యోగం, ప్రైవేటు ఉద్యోగం, స్వయం ఉపాధి పొంది తమ కాళ్లపై తా ము బతుకుతామని ధీమా ఉ న్నప్పుడే మంచి చెడులు ఆలో చించుకొని పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ప్రతీ 18 సంవత్సరాల లోపు మహిళలు 21 సంవత్సరాల్లోపు పురుషు లకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమని, పెళ్లి చేసుకునే వారు ఎవరైనా సరే మహిళలకు 18 సంవత్సరాలు పురుషులకు 21 సంవత్సరాలు ఉంటేనే వారికి పెళ్లికి అర్హత ఉంటుందని అన్నా రు. చట్టం ప్రకారం చట్టాన్ని ఉల్లంగించి ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే పెళ్లి చేసిన వారి కుటుంబం లోని సభ్యులతో పాటు పురో హితుడు పెళ్లి చేసుకునేవారు పెళ్లి చేయించేవారు, వధువు వరుడుల బంధువులకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడు తుందని అన్నారు. ప్రతి ఒక్క యువతి, యువకులు దేశ భవి ష్యత్తు కోసం రాబోయే తరాల కోసం పది మంది కి ఆదర్శంగా పెళ్లి జంట ఉండాలంటే ప్రతి ఒక్కరు విద్య అనే ఆయుధాన్ని చదువుకొని, విద్యావంతులై మంచి ఉద్యోగంలో స్థిరపడి, అప్పుడే పెళ్లిళ్లు చేసుకుంటే వారి కుటుంబాలు పిల్లలు హాయిగా జీవించే అవకాశం ఉంటుందని అన్నారు. కొన్ని కుటుంబాలలో పేదరికం వల్ల చిన్న వయసులోనే పెళ్లి చేయ డం వల్ల పెళ్లి చేసుకుని వధువు కు రాబోయే రోజులలో ఆమె ఆరోగ్యంతో పాటు పుట్టబోయే పాప వికలాంగులుగా అనా రో గ్యంతో పుడతారని, తల్లి పుట్ట బోయే కొడుకు తల్లి ఆరోగ్య%శీ% సహకరించకపోతే పాపా, తల్లి తో సహా మరణించె




ఆకాశముం టుందని అన్నారు. ప్రతి ఒక్క రూ పెళ్లి అనే రెండు అక్షరాలలో 100 సంవత్సరాల వరకు భార్యాభర్తలకు సంబంధించిన పెళ్లి జంట కుటుంబం జీవితం ఆధారపడి ఉంటుందని అన్నా రు. ఒకటికి పది సార్లు మంచి చెడులు తెలుసుకొని నేటి యు వతీ, యువకులు పెళ్లిళ్లు చేసు కోవాలని, విద్యార్థినులను కోరా రు. బాల్య విహాలు చేసుకునే, చేసే వారి పైన చట్టం తీసుకునే చర్యల గురించి, చట్టాల పై గ బోథ్ ఎస్సై రాములు అవగా హన కల్పించారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, అంగన్ వాడి ఉద్యోగులు, ఐకెపి ఉద్యో గులు, కళాశాల విద్యార్థినులు మండల విద్యాధికారి భూమా రెడ్డి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినే టర్ ఆరోళ్ల సతీష్, ఈజీఎస్ ఏపీవో జుగదీ రావు, ఎంపీఓ మహేందర్, ఐకెపి ఎపిఎం మా ధవ్ రావ్, బోథ్ మండల మహి ళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రే మల, మాసం లక్ష్మి వెల్ఫేర్ సొ సైటీ అధ్యక్షులు మాసం అని ల్, పక్షి ప్రేమేకుడు జక్కాల వెం కటేష్, ఐకెపి సిసిలు లక్ష్మయ్య, గంగాధర్, శకుంతల, మౌనిక, పోసాని, విజయలక్ష్మి, గంగాధ ర్, సుభద్ర, వివోఏలు గంగామ ణి, జలపతి, భీమ్రావు, దేవిదా స్ తదితరులు పాల్గొన్నారు.

## విభజించి పాలించడమే బీజేపీ నైజం

### కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి కాంగ్రెస్‌లో శాంతినగర్ వాసులు చేరిక

ఆదిలాబాద్ బ్యూరో మే 8, (ప్రజా జ్యోతి)
కుల ప్రాతిపదికన, మత ప్రా తిపదికన విభజించి పాలించడ మే బీజేపీ నైజమని, అదే ఆ పార్టీ విధానమని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి అన్నా రు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రజాసేవా భవన్‌లో జరి గిన చేరికల కార్యక్రమానికి కంది శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. 33వ వార్డుకు చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ సౌకత్ అలీతో పాటు పలువురు కాలనీవాసులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఇరువురు కండువా లు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీ సర్కార్ రిజర్వేషన్ల రద్దుకు,



రాజ్యాంగా న్ని మార్చేందుకు కుట్ర పన్ను తోందన్నారు. మళ్లీ పొరపాటున ఆ పార్టీకి గనుక ఓటేసి గెలిపిస్తే మన మనుగడ ప్రశ్నార్థకంగా మారి జీవనం కష్టసాధ్యమవు తుందన్నారు. అందువల్ల అంద రూ ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలన్నారు. అందరి నీ కలుపుకునిపోయి సమాన త్వంతో చూసే హస్తం పార్టీకే పూర్తి మద్దతు తెలియజేయాల న్నారు. కంది శ్రీనివాసరెడ్డి మా ట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృ ద్ధి సాధ్యమని అన్నారు. పేదిం టి బిడ్డ ఆత్రం సుగుణను అఖం డ మెజార్టీతో గెలిపించి పార్ల మెంట్‌కు పంపాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ విజయమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రం జాని, కౌన్సిలర్లు సాయిప్రణ య్, జాఫర్ అహ్మద్, ఆనంద్, మాజీ జడ్పీటీసీ కొండ గంగాధ ర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు గిమ్మ సంతోష్‌రావు, లోక ప్రవీణ్‌రెడ్డి, ఖయ్యూం, మ హ్మద్ రఫిక్, సుజాత్ అలీ, తది తరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గోడం నగేష్ గెలుపే లక్ష్యంగా ముందుకు

### మాదిగలంతా బిజెపి వైపు ఎమ్మార్పీఎస్ నాయకులు విస్తృత ప్రచారం

ఇచ్చోడ రూరల్ మే 8, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గొడం నగేష్ కి ఓటు వే సి గెలిపించాలని మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఇచ్చో డ, గుడిహత్నూర్ మండలంలో ఇచ్చోడ మండల ఎమ్మార్పీఎ స్, ఎంఎస్ పి నాయకులు బుధ వారం విస్తృత ప్రచారం నిర్వ హించారు. మాదిగల కళ ఎస్సీ వర్గీకరణ విషయంలో సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాదులో చేసినటువంటి ప్రకటనకు కట్టుబడి ఈరోజు బిజెపి ఎంపీ



అభ్యర్థి గెలుపు కై మాదిగ పల్లెలో ఇంటింటా తిరు గుతూ ప్రచారం చేస్తున్నామని, తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాదిగల కు తీరని అన్యాయం చేశారని, మంత్రి వర్గం లో ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకుండా అవ మాన పరిచారని వాపోయారు. మాదిగలను కించ పరిచిన చరి త్ర బిఆర్ఎస్ పార్టీదని వారు పేర్కొన్నారు. పదేళ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, గతంలో 70 ఏళ్లు దేశంలో అధికారంలో ఉన్న టువంటి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉషా మేర కమిషన్ వేసి చేతు లు దులుపుకున్న విషయం అందరికి తెలిసిందేనని ఇక ఆపార్టీ ని నమ్మే పరిస్థితిలో లేమని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్ని కలలో మూడు ఎస్సీ రిజర్వు డు స్థానాలలో ఒక్క ఎంపీ స్థా నం కూడా మాదిగలకు ఇవ్వ కుండా కనీసం కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కూడా మాదిగ బిడ్డకు ఇవ్వకుండా మాలలకు కేటాయించి మాది గల విషయంలో అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వే య వద్దని, వర్గీకరణ విషయం లో కట్టుబడి ఉన్నబీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరు తున్నామని అన్నారు. ఈ కా ర్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మం డల అధ్యక్షులు చిట్టిరవి మాది గ, జిల్లా ఉపాధ్యక్షులు జన్నార పు సాయి మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి సుంకి అనిల్ మాదిగ, ఎంఎస్ పి బోథ్ ని యోజకవర్గం కోకన్వీనర్ దు బ్బాక సుభాష్ మాదిగ, నాయ కులు కాశిపాక విష్ణు మాదిగ, కల్లేపల్లి రాజు మాదిగ, మచ్చ గంగయ్య మాదిగ, ఆరెపల్లి రవి మాదిగ, తదితరులు పాల్గొన్నా రు.

## అత్యధిక మెజార్టీయే లక్ష్యంగ కాంగ్రెస్ ప్రచారం

నేరడిగొండ మే 8 (ప్రజా జ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని గోవిందూర్, మాట్ లొద్ది, నాగ మల్యాల్, పీచర, తిమ్మాపూర్ లక్ష్మిపూర్, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆడే వసంత్, ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగిందని పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపు ఖాయమైందని అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా ముమ్మర ప్రచారం





చేయడం జరిగిందని పేర్కొన్నారు .ఆత్రం సుగుణను చట్టసభల్లోకి పంపాలని పార్లమెంటులో సమస్యలను లేవనెత్తుతారని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని.పోడు భూములకు పట్టాలు, గ్రామాల్లో రహదారుల నిర్మాణం,మౌళిక వసతులు కల్పించి, అర్హులందరికీ పెన్షన్ ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని హామీ ఇచ్చారు.రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, తోడశం శంకర్, షేక్ వకిల్, షేక్ అయ్యూబ్, సోలంకి ప్రశాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయ వాది నందకిషోర్ గుప్తా మృతి

–వేరువేరుగా సంతాపం తెలిపిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 08(ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది నందకిషోర్ గుప్తా మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి బుధవారం ఉదయం మృతుడి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబ



సభ్యులతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.అలాగే మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి న్యాయవాది నందకిషోర్ గుప్తా గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఉదయం ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపి వారిని ఓదార్చారు.నందకిషోర్ గుప్తాతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఎమ్మెల్యే. మేఘా రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు ఎల్ఐసి కృష్ణ, రవి యాదవ్, కృష్ణ బాబు, చీర్ల సత్యం సాగర్, బొంబాయి మన్నెంకొండ, సత్య శీలా రెడ్డి,మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి వెంట బి.ఆర్.ఎస్ నాయకులు వాకిటి.శ్రీధర్, ఉంగ్లం. తిరుమల్ , నీలస్వామి ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న వనపర్తిలో కేంద్ర హెూం మంత్రి.అమిత్ షా పర్యటన

–బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే08(ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 11న కేంద్ర హెూం శాఖ మంత్రి.అమిత్ షా పర్యటీ%శీ%చనున్నారు.ఈసందర్భంగా జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో నిర్వహించే భహిరంగ సభ,హెలిపాడ్ ఏర్పాట్లను బుధవారం జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తి



సందర్శించి పరిశీలించారు.బందోస్తుకు సంబంధించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర హెూంమంత్రి. అమిత్ షా పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని,విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సిబ్బంది సంయమానం పాటించాలని అధికారులకు సూచించారు.అమిత్ షా పర్యటన సజావుగా అయ్యేటట్లు చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. ఎస్పీ వెంట వనపర్తి అడిషనల్ ఎస్పీ.వీరారెడ్డి,డిఎస్పి. వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్.ముని,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్ ,మల్లేష్, వనపర్తి టౌన్ ఎస్సై లు జయన్న ,రామరాజు జిల్లా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మద్దూర్ 30 మంది బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ కార్యకర్తలు

**కాంగ్రెస్ కండువా కప్పుకున్న మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యండి.చాంద్ పాషా**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే08: నారాయణపేట జిల్లా మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యండి.చంద్ పాషా



## సీనియర్ న్యాయ వాది నందకిషోర్ గుప్తా మృతి

–వేరువేరుగా సంతాపం తెలిపిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 08(ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది నందకిషోర్ గుప్తా మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి బుధవారం ఉదయం మృతుడి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.అలాగే మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి న్యాయవాది నందకిషోర్ గుప్తా గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఉదయం ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలిపి వారిని ఓదార్చారు.నందకిషోర్ గుప్తాతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఎమ్మెల్యే. మేఘా రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గం



అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు ఎల్ఐసి కృష్ణ, రవి యాదవ్, కృష్ణ బాబు, చీర్ల సత్యం సాగర్, బొంబాయి మన్నెంకొండ, సత్య శీలా రెడ్డి,మాజి మంత్రి.నిరంజన్ రెడ్డి వెంట బి.ఆర్.ఎస్ నాయకులు వాకిటి.శ్రీధర్, ఉంగ్లం. తిరుమల్ , నీలస్వామి ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న వనపర్తిలో కేంద్ర హెూం మంత్రి.అమిత్ షా పర్యటన

–బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మే08(ప్రజా జ్యోతి):

## మన దేశాన్ని కాపాడుకోవాలంటే బిజెపి ని గెలిపించుకోవాలి : నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 08 : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ గారికి



మద్దతుగా రోడ్ షో జరిగింది.రోడ్ షోలో ముఖ్య అతిథులుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ లు పాల్గొన్నారు.మల్దకల్ మండల కేంద్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ భరత్ ప్రసాద్ కి మద్దతుగా బుధవారం మల్దకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నడిగడ్డ పోరాట హక్కుల సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్, నాగర్ కర్నూల్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్,జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రోడ్ షో ర్యాలీని ప్రారంభించారు.

మల్దకల్ మండల కేంద్రం నుండి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన రోడ్ షో సద్దలోని పల్లి, అమరవాయి, బిజ్వారం, ఉలిగేపల్లి, దాసరిపల్లి,మేకల సోంపల్లి గ్రామాల మీదుగా కొనసాగింది.గ్రామాల మీదుగా చేరుకున్న రోడ్ షో లో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ కి,బిజెపి పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ కి గ్రామ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.ఈ ర్యాలీలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ, దేశంలో మూడోసారి మోడీ గెలిస్తే దేశాన్ని పేదరికం లేకుండా భారత్ ని ప్రపంచంలో అగ్రస్థానంగా నిలబెడుతారని,పేద ప్రజలకు,దేశ అభివృద్ధికి పాటుపడుతున్న మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ గారిని ముచ్చటగా మూడోసారి ప్రధానిని చేయాలని కోరారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారి శక్తి వందన్ అది నియమ్ బిల్లు పాస్ చేశారని తెలిపారు.అలాగే ప్రపంచంలోనే అతిపెద్ద ఉచిత ఆహార భద్రత పథకంతో 80 కోట్ల మందికి బియ్యం పంపిణీ చేసిన ఘనత ప్రధాన మోడీదని అలాగే పీఎం కిసాన్ సన్ నిధి ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 6వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నారని,గత పది ఏళ్లలో దేశం సాధించిన అభివృద్ధి వేగంగా మరింత ముందుకు కొనసాగాలంటే నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాలని కోరారు.ఈ సంద్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణకు ఒప్పుకున్నటువంటి పార్టీగా, బీసీలకు నాలుగు ఎంపీ సీట్లు ఇచ్చినందుకుగాను అలాగే కేంద్రంలో బీసీలకు క్యాబినెట్ హెూదాలో 27మందికి 12 ఎస్సీలకు, 5 మందికి మైనార్టీలకు క్యాబినేట్ హెూదాలో స్థానం కల్పించిందని, తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన గడీలను గద్దె దింపుతా అన్నటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో గడీలపాలనను తయారు చేస్తున్నారని బీసీలకు,ఎస్సీలకు గౌరవం లేకుండా చేస్తున్నారని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలోఎంపీ స్థానంలో ఒక్క మాదిగకు కూడా సీటు కేటాయించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న,మల్దకల్ మండలాధ్యక్షుడు విష్ణు, నాయకులు రంగస్వామి, పరశురాముడు, వెంకట్రాములు, మల్దకల్,ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నజిముల్లా,కార్యదర్శి తిమ్మప్ప, ఆశన్న, నేతన్న,లక్ష్మన్న,గోపాల్, చిన్న రాముడు, వీరితో పాటు ఆయా మండల అధ్యక్షులు కార్యదర్శిలు ముఖ్య నాయకులు,ఆయా మండల అధ్యక్షులు, ఆయా గ్రామాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుడి గంటలు కార్యక్రమం విజయవంతం చేయండి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

మహబూబ్ నగర్ మే 8 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గురు వారం ఉదయం బూత్ లలో ఉండే ప్రతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి ఒక్కరూ సుమారు ఐదు నిమిషాల పాటు ఘంటానాదం చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధ వారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు మనకు అగ్ని పరీక్ష అని, విజ్ఞత తోటి ఆలోచన చేసి వివేకం తోటి ఓటు వేస్తారా లేక ఎమోషనల్ కు గురై అజ్ఞానంతో ఓటు వేస్తారా ఎటు వైపు మన మహబూబ్ నగర్ ఓటర్లు నిలుస్తారో చూడాలని ఆయన అన్నారు. ఆ భగవంతుడు 70 యేండ్లగా మన వెనుకబాటు తనాన్ని తరిమి వేసి అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని మన పాలమూరు ఓటర్లకు ఇచ్చారు. ఇన్నాళ్లు కరువు తో, వలసల తో నష్టపోయాం, ఇన్నాళ్లు మన పక్కన కృష్ణానది నీళ్ళు మనం వాడుకోవడానికి అవకాశం ఉన్నా వాడుకోవడాని వీలు కాకపోయి రైతు కండ్లల్లో కారే కన్నీళ్లు చూసాం తప్ప ఇన్నాళ్ళు కరుణించిన దేవుడు లేడు. ఇప్పుడు ఆ దేవుడే కరుణించాడు, మన బాధలు చూసి చలించాడేమో అందుకే మన పాలమూరు మట్టి బిడ్డ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టి ఎన్నో పూజలు చేస్తే నో కాని దొరకని ఫలం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థానంలో ఉండడం అన్నారు. కరుణించి ఆ దేవుడే మన పాలమూరు అభివృద్ధి కి వీలునామా రాసిండు, లక్ష కోట్ల రూపాయల తో ఉమ్మడి జిల్లా ను అభివృద్ధి చేయమని , మరి ఇంతటి గొప్ప అవకాశం మన పాలమూరు కు వచ్చింది. ఇన్నాళ్లు శాప గ్రస్తులు గా ఉన్న మన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు రేవంత్ రెడ్డి ని బలపరిచి ఓటు వేస్తారో, లేక అభివృద్ధి కి సంబంధం లేని విషయాలతో అభివృద్ధి కి విఘాతం కలిగిస్తారో, మన వ్రేలు తో మన కన్నును మనమే పొడుచుకుని భవిష్యత్తు తరాలను సైతం బాధపెట్టడం చేసిన వాళ్ళం అవుతాం.

కేసిఆర్ ను మెదక్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు అందుకే ఏ ఎన్నికలు జరిగినా అక్కడ అప్రతిహతంగా విజయాన్ని సొంతం చేసుకున్నారు. కారణం ఏమిటంటే కేసిఆర్ సోంత జిల్లా కాబట్టి మెదక్ జిల్లాకు నిధులు వరదలా పారించారు. 50 వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి చేసి ఎన్నో కంపెనీలు అక్కడ పెట్టించి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారు. మరి ఇప్పుడు మనకు అలాంటి అవకాశమే వచ్చింది, మన పాలమూరు జిల్లా వాసి, మన రక్తం పంచుకోకపోయినా ఈ మట్టిలో పుట్టిన వాడు మన ఇంటి మనిషి కాబట్టి లక్ష కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు చేసేందుకు ఆయన సిద్దంగా ఉన్నారు. అందుకే తాను ముఖ్యమంత్రి స్థానంలో నిలిచిన మూడు మాసాలకే 10 వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు అందులో భాగంగా కొడంగల్ లో మెడికల్ కాలేజీ ఇంజనీరింగ్ కాలేజ్ అగ్రికల్చర్ కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాల తో పాటు గా మన పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కాలేజ్ లా కాలేజ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు అన్ని అనుమతులు ఇచ్చారని, దేవరకద్ర, నారాయణ పేట, మక్తల్ నియోజకవర్గాలకు సంబంధించి 4వేల కోట్ల తో లక్షా ముప్పై వేల ఎకరాలకు సాగునీరు అందించే కొడంగల్ నారాయణ పేట మక్తల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. పాలమూరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం 268 కోట్ల అనుమతులు




ఇచ్చారని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుంది అని ఆయన చెప్పారు.

25 వేల ఎకరాల ఫారెస్ట్ భూమిని ఇకో ఫారెస్ట్ గా అభివృద్ధి కి బాటలు వేస్తున్నారని ఆయన చెప్పారు. ఇన్ని అభివృద్ధి పనులు అనతి కాలంలోనే మన కళ్ళ ముందు కనిపిస్తున్న స్వర్గాన్ని కాదని ఏదో అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చే వారిని నమ్ముతారా మన పాలమూరు ఓటర్లు ఆలోచించాలి.

అభివృద్ధి లేమిని రూపుమాపేందుకు లభించిన అరుదైన అవకాశం అందిపుచ్చుకుని రేవంత్ రెడ్డి పంపించిన మన పాలమూరు పార్లమెంటు అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని గెలిపించి రేవంత్ రెడ్డి కి బహుమతి ఇద్దాం అని ఆయన మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎన్ పి వెంకటేష్, సిజె బెనహర్, లక్ష్మన్ యాదవ్, ఆజ్మత్ అలి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## గోకుల్ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల ఇంటింట ప్రచారం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే08: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని గోకుల్ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి



వచ్చిందని జనార్దన్ అన్నారు.మహబూబ్నగర్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మద్దూర్ మండల మాజీ అధ్యక్షుడు,ఉద్యమకారుడు,నీలి జనార్దన్ ఆధ్వర్యంలో గోకుల్ నగర్ గ్రామంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.మహబూబ్నగర్ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డిని తప్పకుండా మే13 న కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కొత్తపల్లి మండలం నుండి బిఅర్ఎస్ పార్టీ కి అత్యధిక మెజార్టీ ఇస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గోకుల్ నగర్ గ్రామా అధ్యక్షుడు మున్నూర్ సత్యయ్య,ఉపాధ్యక్షుడు చిన్న వెంకటయ్య,కావలి రాజు,పెద్ద అంజయ్య,బిఅర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో జోరుగా బిఆర్ఎస్ పార్టీ ఇంటింట ప్రచారం

బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి నే గెలిపించాలి:మధుసూదన్ రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే08: ప్రజల కోసం పోరాడుతున్న బీ ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి నే గెలిపించాలని కొత్తపల్లి మండల బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు.నందిగామ గ్రామంలో ఉ



పాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా బుధవారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గడప గడపకి తిరిగి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే08: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పలు అభివృద్ధి పనులు కార్యక్రమాలను చూసి ఆరు గ్యారెంటీ లకు ఆకర్షితులై



కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ శ్రీ ఏనుముల తీరుపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి బారి సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తీమ్మరెడ్డిపల్లిబ్కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ.చిన్నరెడ్డి,నగభూషణం, తిరుపతి రెడ్డి,నర్సింహరెడ్డి,వెంకటయ్య సత్తి రెడ్డి,సర్పంచ్ మనెమ్మ రాంరెడ్డి ల సమాక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ సర్పంచ్ బడ్డప్ప,బీఆర్ ఎస్ ప్రసిడెంట్ టి.మోగులప్ప,హన్మంతు,ఎ.రాఘవేందర్ రెడ్డి, రాజేష్ రాథోడ్,పి శ్రీనివాస్ రెడ్డి,డబ్బా రాజు, సురేష్ నాయక్, వినోద్ రాథోడ్,సాయప్ప, గొల్ల ఆంజనేయులు,తిరుపతి, చంద్రప్ప,తెలుగు రాజు,తిమ్మప్ప,జిన్నారం వెంకటయ్య,సాయినాథ్, రాధాకృష్ణ,తిరుపతి మొత్తం 30 మంది బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం చేరారు.

## వైభవంగా శ్రీ నాగరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

–దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 08 (ప్రజా జ్యోతి): అమావాస్య సందర్భంగా బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో వెలసిన అతి పురాతనమైన శ్రీ నాగరేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి



ఆలయ అర్చకులు తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణ చేసి వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య అమావాస్యకు శ్రీ నాగరేశ్వర స్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతుండడంతో కమిటీ సభ్యులు భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. అమావాస్య సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి పోటెత్తారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని ప్రతి అమావాస్యకు దాతల సహకారంతో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ అమావాస్యకు మఖ్తల్ పట్టణానికి చెందిన బన్దేపొల్ల శ్రీనివాసులు



కుటుంబ సభ్యులు సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎంతో పవిత్రమైన శ్రీ నాగరేశ్వర స్వామి ఆలయంలో ప్రతి అమావాస్య రోజున ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆలయానికి పూర్వ వైభవం వస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి అమావాస్యకు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో ఎవరైనా భక్తులు భాగస్వాములు అవ్వాలనుకుంటే అమావాస్యకముందే ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని ఇలా దాతలు ముందుకు వస్తే కనుమరుగైపోతున్న పురాణ కట్టడాలైన ఆలయాలు మళ్లీ వెలుగులో వ్యవసాయని అప్పుడు ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెరుగుతుందని ఆలయకుంట సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాత దాతలు బన్దేపొల్ల శ్రీనివాసులు కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన ద్విచక్ర వాహనం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 08 (ప్రజా జ్యోతి): ప్రమాదవశాత్తు మంటల్లో ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైన ఘటన బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మఖ్తల్ మండలంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని రుద్రసముద్రం గ్రామానికి వెళ్లే రహదారి పక్కన ఓ పంట పొలంలో రైతు తన ద్విచక్ర వాహనాన్ని చెట్టు కింద నిలిపివేసి పొలం పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో ఒక్కసారిగా భారీ మంటలు చెలరేగి అక్కడే ఉన్న బైకుకు మంటలు అంటుకొని చూస్తున్నాంగానే బైక్ పూర్తిగా దగ్ధమైపోయింది. తాను పొలం పనుల్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు అగ్గిపుల్ల గీసి పడేయడంతో గడ్డి అంటుకుని అక్కడే ఉన్న తన బైక్ తాను చూస్తుండగానే భారీ చెలరేగిన మంటల్లో పూర్తిగా దగ్ధమైందని బాధితుడు తెలిపాడు.



# పట్టుదలతో సాధన చేసి క్రీడల్లో రాణించాలి

* జిల్లా క్రికెటర్ అసోసియేషన్ సెక్రటరీ బాదం ప్రవీణ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** పట్టుదలతో సాధన చేసి క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని ములుగు జిల్లా క్రికెటర్ అసోసియేషన్ సెక్రటరీ బాదం ప్రవీణ్ సూచించారు.హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ములుగు జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు ఉచితంగా క్రికెట్ కోచింగ్ ఇస్తున్నారు.కాగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బుధవారం క్రికెట్ క్రీడాకారులకు నెట్ ప్రాక్టీస్ ఏర్పాటు చేయగా బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడారు.ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.పట్టుదలతో ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదని ఆయన అన్నారు. హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ కోచింగ్ ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పొన్నం అనూప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు...



**ఎల్కతుర్తి, మే8(ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామం నుండి వడ్లకొండ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ యువ నాయకులు పొన్నం అనూప్ సమక్షంలో యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వస్తున్న వారికీ కాంగ్రెస్ కండవా కప్పి అనూప్ పార్టీలోకి ఆహ్వానిచ్చారు.ఈ సందర్భంగా అనూప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం రవి తేజ, తాళ్లపల్లి దిలీప్,గూడెం దినేష్, గూడెం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**రేగొండ ప్రజా జ్యోతి మే 8** కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాల పెల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ప్రజలను కోరారు. ఈరోజు నుంచి కార్యకర్తలు పూర్తిస్థాయిలో కడియం కావ్య గెలుపుకై తమ తమ ప్రాంతాల్లో కృషి చే యాలని కార్యకర్తలను ఆదేశించారు. పాంచ్ నాయ్ గ్యారెంటీ కార్డుల ను ప్రతి ఇంటికి చేరవేస్తూ ప్రతి బూతులో పూర్తిస్థాయి మెజార్టీ వచ్చే లాగా కార్యకర్తలు కృషి చేయాలని గండ్ర సత్యనారాయణ రావు కోరినారు.

# బహిరంగ సభకు బిజెపి నాయకులు



**చిట్యాల( ప్రజా జ్యోతి) మే 8,** వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న తరుణంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి జెండా ఊపి మండల కేంద్రం నుండి వాహనాలను ప్రారంభించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కు మద్దతుగా భారీ బహిరంగ సభను నిర్వహించారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచే విధంగా కృషి చేసిన నరేంద్ర మోడీ బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు మద్దతు తెలిపి బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా మండల శక్తి కేంద్ర ఇన్చార్జీలు,సీనియర్ కార్యకర్తలు గుండ సురేష్ పంచిక మహేష్ శ్రీకాంత్ సూర శ్రీకాంత్ బుర్ర తిరుపతి వెంకన్న సంఘు రఘుపతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ బహిరంగ సభకు తరలివెళ్లిన నాయకులు

**సంగెం, మే 8,(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లా మామునూరు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొనబోయే బహిరంగ సభకు సంగెం మండలంలోని గవిచర్ల గ్రామం నుండి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు, ఆటో ట్రాలీలలో భారీగా కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపితోనే దేశ అభివృద్ధి సాధ్యమని ప్రపంచ దేశాల్లో భారతను అగ్రగామిగా నిలబెట్టిన నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అవ్వడం ఖాయమని అన్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ప్రధాని మోడీని ముచ్చటగా మూడోసారి ప్రధానిగా చేయాలని బిజెపికి అత్యధిక స్థానాలు గెలుచుకోవాలంటే పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం బూత్ ఇన్చార్జి బయోగొని ఎల్లగౌడ్, లింగాల శ్రీనివాస్ రెడ్డి, బండ్లోజు నర్సయ్య, కుస కర్ణాకర్, 221 భూత అధ్యక్షులు బాషిపాక అశోక్, నల్ల వెంకటేష్, కుస రవి, తాళ్లపెల్లి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా కృషి చేయాలి

- కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.రాంచంద్రునాయక్



**మరిపెడ,మే08( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పేదల పక్షపాతి అని, నాటి నుంచి నేటి వరకు బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాల చేయూతనందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పథకాలు, సంక్షేమం అందుతాయన్న నమ్మకం, ప్రజల్లో పార్టీ పట్ల ఉన్న ఆదరణ చూసే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్నారన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని తానంచర్ల, వీరారం, దుబ్బతండా, ఆనెపురం, వెంకటియతండా, జీన్యతండా, మూలమర్రి తండాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తండాల్లో కొత్త పాత అంతా కలిసి సమిష్టిగా ప్రచారం కొనసాగించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ ల వారీగా పార్టీని బలోపేతం చేసి అత్యధిక ఓట్లు పడేలా కృషి చేయాలన్నారు. పెద్ద చిన్న అన్న తేడా లేకుండా పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల మన్ననలు పొందే నాయకులను వచ్చే స్థానిక ఎన్నికల్లో గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం పార్టీలో చేరిన తానంచర్ల బీఆర్ఎస్ ఎంపీటీసీ గుగులోత్ రమేష్, వీరారం డీఎస్ రవి, తోకబత్తిని చిన్ని, బానోత్ పాండునాయక్, సోమలక్ష్మి, జీన్యతండా వెంకన్న, మరో 20మంది కార్యకర్తలు, ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, ఐలమల్లు, బోర గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మండల నాయకులు పాశం నరేష్ రెడ్డి, ఎన్. శ్రీకాంత్ రెడ్డి, అంజి, నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం రెవెన్యూ శాఖలో మాయాజాలం



- ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ జరిపించాలి.
- ఏ.ఎస్.పి ములుగు జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్.

**వెంకటాపురం మే 8 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు తుర్స.కృష్ణబాబు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్షిక.సతీష్ పాల్గొని మాట్లాడుతూ..5వ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసులకు కేటాయించిన 1/59,1/70 చట్టాలను అధికారులు నీరు గారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకటాపురం మండలం అంకన్న గూడెం(జడ్ ) వీరభద్రారం(జడ్ )వాడగూడెం (జెడ్) ప్రభుత్వ భూములలో ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలి.5వ షెడ్యూల్ ఏరియాలోని 1/59,1/70, చట్టానికి విరుద్ధంగా 1970 తర్వాత గిరిజనేతరులకు ఇచ్చిన పట్టా పుస్తకాలను రద్దు చేయాలని ఆయన కోరారు. వెంకటాపురం మండలంలో కిందిస్థాయి రెవెన్యూ ఉద్యోగి ప్రభుత్వ భూములపై కన్నేసి ప్రభుత్వ భూములను తన బినామీలతో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నాడు. తనకున్న గారడీతో ఆ భూములపై కన్నేసి కాసులతో భూమి పట్టాలను మార్చేసి బతికుండగానే చంపేసి ఆ భూమి పట్టా మార్చేశారని అన్నారు.ప్రభుత్వ భూములు కనబడితే చాలు తన అనుచరుల పేరుతో పట్టా పాస్ పుస్తకాలు రెడీ అవుతున్నాయని మండిపడ్డాడు.ఆ ఉద్యోగి నిబంధనలను పక్కన పెట్టేసి కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంకటాపురం మండలం ప్రభుత్వ భూములపై సీఐడీ అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలి.2018 లో జారీచేసిన పట్టా పాస్ పుస్తకం మరో వ్యక్తి పేరుతోఎలా హక్కు పత్రాలు జారీ చేసినారని అన్నారు.ధరణిలో ఉన్న పట్టా భూమి వాళ్ళ ప్రమేయం లేకుండా ఎలా మారిందని ప్రశ్నించారు. విచారణ జరిపి సంబంధిత రెవెన్యూ ఉద్యోగులను తక్షణమే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు పూనెం. రాధాకృష్ణ,బాడిశ. నరసింహారావు, రాంబాబు, సూర్య ప్రకాష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను నమ్మొద్దు

* కేసీఆర్ తోనే రైతులకు మేలు
* ఎంపీగా కవితను గెలిపించాలి
* డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ,మే08(ప్రజా జ్యోతి):** మాయ మాటలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మి మరోసారిమోసపోవద్దనిడోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు.మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వారికి మొండి చేయి చూపారని, ఆరు గ్యారంటీలు 100రోజుల్లో పూర్తి చేస్తానన్న హామీలను తుంగలో తుక్కారన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ కవిత తరపున బుధవారం ఆయన మరిపెడ మండలంలోని తానంచర్ల, మూలమర్రి తండా, వాల్యాతండా, కోట్యాతండా, అజ్మీర తండా, డీఎస్ ఆర్ జెండాల తండా, బురహాన్ పురం, గుండెపుడి, పర్కల్ జాల్ తండా, నీలికుర్తి, బావోజిగూడెం, వెంకంపాడు, గిరిపురం తదితర గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయన అధికార కాంగ్రెస్ పార్టీని, వారు ఇచ్చిన హామీల వైఫల్యంపై తూర్పార పట్టారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రామంలో ఇచ్చిన గ్యారంటీల కార్డులను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయారని, రైతులకు వంద శాతం న్యాయం చేసింది కేసీఆరే అన్నారు. గెలిచి ఐదు నెలలు దాటినా తులం బంగారం, రూ.15వేల రైతు భరోసా జాడే లేదన్నారు. అంతే కాకుండా రేవంత్ రెడ్డి వల్లే కరువు వచ్చిందని, మరోసారి కాంగ్రెస్ కు ఓటేస్తే పూర్తిగా మోసపోతారన్నారు. బీఆర్ఎస్ నుంచి ప్రశ్నించే గొంతుకగా తన బిడ్డ కవితను బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావు, ఎంపీపీ గుగులోత్ అరుణ, జడ్పీటీసీ తేజావత్ శారదా, జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, మండల నాయకలు తేజావత్ రవీందర్, గుగులోత్ రాంబాబు, తానంచర్ల మాజీ సర్పంచ్ దిగజర్ల శ్వేతా ముఖేష్, మూలమర్రి తండా నాయకులు తేజావత్ సక్రాం, రఘు, వాల్య తండా మాజీ సర్పంచ్ బాలు, నాయకులు శంకర్ నాయక్, కోట్యాతండా నాయకులు తేజావత్ బాలాజీ, అజ్మీర తండా మాజీ సర్పంచ్ దేవీక, డీఎస్ ఆర్ జెండాల్ తండా మాజీ సర్పంచ్ రమా రెడ్యా, బురహాన్ పురం నాయకులు మచ్చ వెంకటనర్సయ్య, గుండెపుడి మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి, ఎంపీటీసీ పులుసు రజితా చిరంజీవి, పర్కల్ జాల్ తండా నాయకులు మాజీ ఎంపీటీసీ సైదులు, కొండయ్య, నీలికుర్తి మాజీ సర్పంచ్ గుడిపుడి శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ మీనయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగన్న, బావోజీగూడెం మాజీ సర్పంచ్ అజ్మీర బేబీరాణి రెడ్డి, నాయకులు దిగజర్ల శ్రీనివాస్, పట్టాభి, వెంకంపాడ్ మాజీ సర్పంచ్ తప్పెట్ల ఉప్పమ్మ వెంకన్న, మేన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురి అయిన దుక్కిటేద్దు అక్కడికక్కడే మృతి



**చిట్యాల( ప్రజా జ్యోతి )మే 8,** మండలంలోని గోపాలపురం గ్రామంలో విద్యుత్ షాక్కు గురై దుక్కిటేద్దు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.గ్రామానికి చెందిన ఆరెపెల్లి నర్సయ్య దుక్కిటేద్దు బుధవారం ఉదయం మేతకు వెళ్ళింది. మంగళవారం రాత్రి గాలి వానతో కురిసిన వర్షానికి గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద 11 కెవి విద్యుత్ వైరు తెగిపడడంతో అటుగా వెళ్లిన ఎద్దు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు నర్సయ్య తెలిపారు. ఎద్దు విలువ రూ.70 వేల విలువ ఉంటుందని తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు అదే ప్రదేశంలో చోటు చేసుకోవడంతో పక్కపక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను వ్యవసాయ బోరు బావుల సమీపానికి తరలించాలని గ్రామస్తులు కోరారు.

# పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

* ఇంటి ఆడబిడ్డగా కడియం కావ్యను ఆదరిద్దాం
* పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ బిజెపి ప్రజలను మోసం చేసింది
* ఎమెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల ( ప్రజా జ్యోతి)మే 8,**పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని, పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని అందుకుతండ, నైన్పాక, జడల్పేట, ఒడితల, గోపాల్పూర్, చల్లగరిగ, జూకల్, తిర్మలాపూర్, నవాబుపేట, చిట్యాల-1,2 గ్రామాలల్లో విస్తృతంగా పర్యటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన ఆయా గ్రామాలల్లో ముఖ్య నాయకులతో సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలతో హాజరయ్యారు. అనంతరం ఆయా గ్రామాల సమావేశాలలో ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ. పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మార్చుతారని, రిజర్వేషన్లు మార్చే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను బీజేపీ అనుబంధ సంస్థలుగా మార్చుకుని దేశ వినాశకరమైన, దేశ అస్తిత్వానికి ప్రమాదకరమైన పాలనను కొనసాగిస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. మన దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని, ఇప్పుడు ఆ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలని కోరారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరా జైలుకు వెళ్లారని, రాహుల్ గాంధీ ది త్యాగాల కుటుంబమని గుర్తు చేశారు. వరంగల్ పార్లమెంట్ లో డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. ఈ సమావేశాలల్లో పలువురు రాష్ట్ర, నియోజకవర్గ ముఖ్య నాయకులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపిద్దాం



**టేకుమట్ల మే 8 ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయ గా ముఖ్య అతిథిగా టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్, హాజరై వారు మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే ఇండియా కూటమి వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.పది సంవత్సరాలు పాలించిన నరేంద్ర మో డీ నియంత పాలన రాక్షస పాలన పరిపాలించి న్యాయ వ్యవస్థను రాజ్యాంగ వ్యవస్థను రూపుమాపడానికి ప్రయత్నిస్తున్నాడు. నిత్యవసర సరుకుల పై జీఎస్టీ పెంచి మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నాడు.దేశంలోని పరిశ్రమలను ప్రైవేటు వాళ్లకు అంబానీ లాంటి వాళ్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటికైనా మనం ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకోవలన్నారు.బిజెపి నరేంద్ర మోడీ నియంత పాలన రక్షస పాలనకు చమర గీతం పాడాలి దేశంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి గా వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తు పై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమం లో భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్క విజయ్ కుమార్, సిపిఐ కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, దెబ్బేట రమేష్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,వైనాల రవీందర్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్,జిల్లా నాయకులు కత్తి సంపత్, కోయల చిరంజీవి,పోలాల సర్వోత్తం రెడ్డి,వంగ నరేష్,సిపి ఎం మైసా రామ్ చందర్, ఎలుకటి సమ్మయ్య,సిపిఐ దోమ కొండ వెంకటేశ్వర్లు, క్రాంతి గౌడ్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే మార్పుసాధ్యం

* ఉపాధి హామీకూలీలకు మజ్జిగ ప్యాకెట్లుపంపిణీ
* కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ



**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 08ప్రజాజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఆదేశాల మేరకు ఈరోజు సుమారు 300 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజుఅన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ముందు ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజే మొదటి సంతకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం జరిగిందని , ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచడం జరిగిందని, ఉచిత కరెంటు జీరో బిల్లు, చేయడం జరిగిందని అలాగే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక లక్ష వేతనం చదువుకున్న యువతకు ఖచ్చితమైన మొదటి ఉద్యోగం , రుణమాఫీ మరియు స్వామినాథన్ కమిషన్ మద్దతు ధర (ఎం ఎస్ పి)కి చట్టపరమైన హోదా, జనగణన ప్రతి వ్యక్తి ప్రతి వర్గం యొక్క సామాజిక మరియు ఆర్థిక సమానత్వం కోసం కుల గణన , ఒక లక్ష ప్రతి సంవత్సరం ప్రతి పేద కుటుంబంలో ఒక మహిళకు, 400 రూపాయలు ప్రతిరోజు జాతీయ ఉపాధి హామీ కూలీలతో సహా దేశవ్యాప్తంగా కార్మికులందరికీ జాతీయ రోజు వారి కనీస వేతనం అలాగేఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి లో వెనుకబడిన నిరుపేదలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి మీరందరూ మద్దతు తెలిపి వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## చామలను గెలిపించాలని ముమ్మరంగా సాగుతున్న ప్రచారం.

భువనగిరి,రూరల్ మే 8 (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల,మేరకు భువనగిరి మండలంలోని బండసోమరం గ్రామంలో,భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని రానున్న లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో,గెలిపించాలని కోరుతూ,ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని కేవలం దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.అదే విధంగా బీజేపీ హిందూ,ముస్లిం తప్ప అభివృద్ధి పై అస్సలు మాట్లాడడానికి ఇష్టపడరని



అన్నారు.కేవలం కుల మతాలపై బీజేపీ ఆధారపడుతుందని దుయ్యబట్టారు.బి ఆర్ ఎస్ బీజేపీ లను ఓడించి ప్రజా నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ,గ్రామ తాజా మాజీ సర్పంచ్ నానం పద్మకృష్ణ గౌడ్,మండల ఉపాధ్యక్షులు సైరెడ్డి,మోహన్ రెడ్డి,మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, మాజీ సర్పంచ్ మాధవి ఐలయ్య,ఉప సర్పంచ్ యాట రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు మజ్జిగ కుమార్,నాయకులు గుండాల సత్యనారాయణ గౌడ్,గ్రామ నాయకులు,గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంపటి లో జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

తుంగతుర్తి మే 8 (ప్రజాజ్యోతి)
మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు రందుకుంది. భువనగిరి గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసే దిశగా కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేసిన హామీలు వివరిస్తూ%ౌ %కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ వంతు కృషిగా నేతలందరూ కలిసి కట్టుగా ప్రచార కరపత్రాలు ఇంటింటి పంపిణీ చేస్తూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు మూరగుండ్ల వీరయ్య, నాయకులు దాయం ఝాన్సీ రాజిరెడ్డి,



దాయం సంజీవరెడ్డి, పులు గుజ్జ యాకయ్య,సత్యనారాయణ గౌడ్, భాష బోయిన వెంకన్న, జెట్టి సోమయ్య,మాదరబోయిన రవి, కొండ వెంకన్న, ఎనగందుల మల్లేష్, సంతోష్, అంజయ్య, దినేష్, సుధాకర్, వెంకన్న తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దహనం

సంస్థాన్ నారాయణపురం, మే 08, (ప్రజా జ్యోతి) :
హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడు సీతల పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. హిందువుల ఆరాధ్య దైవమైన సీతారాములపై అద్దంకి దయాకర్ అనుచిత వ్యాఖ్యలు చేశాడని విమర్శించారు. అదేవిధంగా బిఆర్ఎస్ నేతలు కెసిఆర్, కేటీఆర్ లు సైతం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను తూల నాడారని విభజన ఎత్తారు. హిందువుల జీవన విధానాన్ని, ఆచారాలను తూలనాడడం చేస్తున్న ఈ నాయకులు ఇతర మతాలను అలాగే దూషిస్తారా అని ప్రశ్నించారు. కేవలం ఓట్ల కోసమే కొన్ని మతాల వారిని సంతృప్తి పరచడం కోసం ఇలా హిందూ మతాన్ని దేవుళ్లను కించపరచడం ,మానుకోవాలని హెచ్చరించారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉప్మాగుల గిరిబాబు, ప్రధాన కార్యదర్శి కట్కూరు శ్రీకాంత్, గూడూరు మంజునాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గొల్లూరు సాయి సాగర్, జక్కర్తి గణేష్ ,గందూరి అంబర్ నాథ్, సుర్వి వినయ్, ఉప్పల నరేష్, గుండు నవీన్ ,జనగల కిరణ్, రాపర్తి నవనీత్, కోగూరి గురునాథ్, మరసాని సాయి, బొంగు మధు, చిలుకూరి శ్రీను, సంగిశెట్టి నరేష్, చింతల గణేష్, అనిల్, శివప్రసాద్, మచ్చేందర్, రమేష్, సైదులు ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

సంస్థాన్ నారాయణపురం, మే 08, (ప్రజాజ్యోతి) :
మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడ ధాన్యాన్ని వెంట వెంటనే తూకం వేసి లోడింగ్ చేయడంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు విఫలమయ్యారని వారు విమర్శించారు. వర్షానికి రైతుల ధాన్యం పూర్తిగా తడిసిపోయి రైతులు నష్టపోయారు అన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వెంటనే కొనుగోలు చేయాలని, రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. లారీకి అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధగోని శ్రీనివాస్, నాయకులు మన్ని చిత్రసేనారెడ్డి, బోయ శ్రీరాములు, దూడల సంపత్ కుమార్, శివరాత్రి ఎల్లయ్య, నాతి మల్లేష్, గాదే లింగస్వామి, రేవల్లి లింగస్వామి, మట్టిపల్లి అశోక్, మర్రి మహేందర్, ఏనుగు నర్సిరెడ్డి, బద్రి నరేష్, వీరస్వామి ,సంపంగి రాములు, సయ్యద్ నజీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అంటేనే మోసం పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి : తాటికొండ సీతయ్య

తుంగతుర్తి మే 8 ( ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ అంటేనే మోసం,ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ తుంగతుర్తి మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఎంపీ అభ్యర్థి క్షేమ మల్లేష్ గెలుపు కోరుతూ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీల అసత్య ప్రచారంతో గద్దెనెక్కి ప్రజలను నిండా ముంచిందని పేర్కొన్నారు. మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అభివృద్ధిలో, సంక్షేమంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. 24 గంటల కరెంట్, రైతుల సంక్షేమం, సాగు, తాగు నీటి ఇబ్బందులు లేకుండా, గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన సదుపాయాల కల్పన, కుల వృత్తులకు ఆదరణ కల్పించారని చెప్పారు. కానీ వాటన్నింటినీ కాంగ్రెస్ గాలికి వదిలేసినట్లు ఆరోపించారు. రైతు బంధు పూర్తిగా వేయలేదని, రుణ మాఫీ కోసం అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి మోసపు మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు, రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మహిళలకు 2500 పింఛన్, ఎండిన పొలాలకు నీళ్లు, వృద్ధులకు 4000 పింఛన్, 2లక్షల రైతు రుణమాఫీ, 15వేల రైతుబంధు ఇవన్నీ సంక్షేమ పథకాలు కావాలనుకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రజల హక్కులకు భంగం కలుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్ని విధాలా అన్యాయం చేసిందనీ, అలాంటి పార్టీకి ఓట్లు వేయవద్దని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లిఎంపీపీ యాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, దొంగరి శ్రీనివాస్, మల్యాల రాములు,వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన హరీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జెక్కి సతీష్,కొండగడుపుల నాగయ్య, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు రచ్చ నవీన్, గోపగాని శ్రీనివాస్,తడకమల్ల రవికుమార్, గుడిపాటి వీరయ్య, కడారి దాసు,జాజుగల్ల అంబేద్కర్,పుల్లూరు పరుశురాములు, పూర్ణ నాయక్, కొండగడుపుల సందీప్, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో ఈ ప్రాంతం అభివృద్ధి...

- భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం
- పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెబుతారు
- రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి టిడిపి నుంచి కాంగ్రెస్ లో చేరాం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం, మే 08, (ప్రజా జ్యోతి) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఈ ప్రాంత ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలు తప్ప ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. ప్రాజెక్టులు, రోడ్లు , రాచకొండ భూ సమస్యలు వంటివి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా మారాయి అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు భూ సమస్యలు రోడ్లు తదితర ప్రజా సమస్యలను పరిష్కరిస్తారని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఐలయ్య యాదవ్ వివరించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కి గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్య భీమా, రైతులకు రైతుబంధు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలవుతున్నాయన్నారు. నిరుద్యోగ యువతకు 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మూడు నెలలలోనే కల్పించారన్నారు. ఆగస్టు 15 వరకు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి టిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎన్నికల్లో ప్రజలే తిప్పి కొడతారని హెచ్చరించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి వారి మెజార్టీతో గెలవబోతున్నారని వివరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏపూరి సతీష్, నాయకులు కరెంటు బిక్షపతి నాయక్, కుక్కల నరసింహ, డిసిసిబి మాజీ డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్, పగడాల లింగయ్య, ముత్యాల విజయ్ కుమార్, పగిల్ల శేఖర్, వలిగొండ మాధవ్, బొడ్డు మల్లేష్ యాదవ్, బద్దుల యాదగిరి, లింగంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపిని ఓడించాలి.

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జి నర్సింగరావు.

భువనగిరి,మే 8 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణ కేంద్రం లో బుధవారం ఖాజీ మహల్, జంఖానా గూడ, జలీల్ పురలో సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సాధారణ ప్రజలు, కూలీలు,మధ్య తరగతి ఉద్యోగాలు,మహిళలు ధరల పెరుగుదలతో



కష్టపడుతూ బ్రతుకును నెట్టుకురావాడంలో ఆందోళన చెందుతున్నారని వ్యక్తపరిచారు.ప్రభుత్వాలు నుండి ఎటువంటి సహకారం అందుతలేదనిఅన్నారు.దేశం లో మతోన్మాద బీజేపీ ప్రజలను విభజిస్తూ మన రాజ్యాంగాన్ని మన దేశ ప్రజాస్వామ్యం, లౌకిక అంశాలను,ఖూనీ చేయాలని నిర్ణయించుకుందని తెలిపారు. హిందూ దేశంగా మార్చాలానే ఫాసిస్ట్ ఆర్ఎస్ ఎస్ కుట్ర చేస్తుందని,తెలియ జేశారు. బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని వారన్నారు. దేశంలో బిజెపిని గద్దె దింపాలని పిలుపు నిచ్చారు.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ను గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి,వనం రాజు,బందెల ఎల్లయ్య చింతల శివ,ఎండీ. సలీమ్ అంజయ్య, కల్లూరి నాగమణి బోడ భాగ్య, మారన్న,మల్లేష్ అజయ్ బాబు,రెడ్డి మల్లేష్ లక్ష్మయ్య, నర్సమ్మ, అజయ్,రఘు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమి

- దర్జాగా ఆక్రమించి భవన నిర్మాణం కోసం ఏర్పాట్లు
- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి
- ప్రభుత్వ స్థలములో ఉన్న బావి షెడ్డు కూల్చిన వారిపై చర్యలు చేపట్టాలి




తుంగతుర్తి మే 9(ప్రజా జ్యోతి)
తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి( అసైన్డ్ ల్యాండ్) భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఇప్పటికే చాలామంది ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. అట్టి వారికి గతంలో అధికారులు నోటీసులు జారీ చేశారు . దీంతో తాజాగా మెయిన్ రోడ్డుకు పక్కన ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి ని ఓ వ్యక్తి ఎప్పుడో తాను కొన్నట్లు కాగితాలను సృష్టించి గ్రామపంచాయతీ కార్యదర్శుల నుండి ఇంటి నిర్మాణ అనుమతులు తీసుకొని బోర్ కూడా వేశాడు. ఆ పక్కనే గత 40 సంవత్సరాలు చరిత్ర కలిగిన బావి ఉంది.దాని నుండి ప్రభుత్వాసుపత్రికి నీరు సరఫరా అవుతుంది. కానీ తన ఇంటి నిర్మాణం కోసం భావి పక్కన ఉన్న షెడ్డు కూల్చి నిర్మాణాన్ని కొనసాగిస్తుండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణ కేంద్రంలో 60 సంవత్సరాలకు పైబడి వయస్సు ఉన్న దవాఖాన బావి షెడ్డును ఒక ప్రక్క మరొక ప్రక్కన బావి నిర్మాణాంచులను రాత్రికి రాత్రే ధ్వంసం చేసిన సంఘటన బుధవారం వెలుగు చూసింది. తుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన దవాఖాన బావి ఒకప్పుడు కరువు కాటకాల్లో ఎంతోమంది కుటుంబాలకు నీళ్లు ఇచ్చిన చరిత్ర గల బావి. అటువంటి బావి పక్కన ప్రభుత్వ భూమి (అసైన్డ్ ల్యాండ్) ఉంది.ఇట్టి భూమిని తాము గతంలో కొనుగోలు చేశామని చెబుతూ 50 సంవత్సరాల తర్వాత నేడు వారు ఇంటి నిర్మాణం చేయదలచి, స్థానిక కార్యదర్శి తో చేతులు కలిపి డబ్బులు ఆశ చూపి పర్మిషన్ పొందినట్లు సమాచారం. అట్టి భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు కూడా లేవు దీనితో వారు మేము భూమి కొన్నప్పుడు మాకు బాట ఉన్నది. మాయమాటలు చెప్పి రాత్రికి రాత్రే దవాఖాన బావి షెడ్డును, బావి అంచును జెసిబి సహాయంతో కూల్చారు. దీంతో కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఈ విషయంపై పోలీసులకు తాహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ (అసైన్డ్) భూములను ప కాపాడి, ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.
పంచాయతీ కార్యదర్శి వివరణ
ఈ విషయంపై వివరణ అడుగగా అట్టి స్థలం ప్రభుత్వ భూమి కాదని పట్టా ఉందని అందుకే ఇంటి నిర్మాణం కోసం అనుమతించానని తెలిపారు. అంతేగాని బావి షెడ్డు కూల్చిన సంఘటనలో తనకు సంబంధం లేదని అన్నారు.

## సంస్థాన్ నారాయణపురంలో..

### శిరీష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్వర్గపురి వాహనం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం, మే 08, (ప్రజాజ్యోతి)
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలలో స్వర్గపురి వాహనం ఫ్రీజర్ బాక్స్ తో శిరీష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. బుధవారం ఫౌండేషన్ సభ్యులు ఈ



వాహనాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు ఈ వాహనం ద్వారా ఉచిత సేవలు చేస్తామని శిరీష ఫౌండేషన్ ఫౌండర్ చెక్క కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు, రాజప్ప సమితి ప్రధాన కార్యదర్శి సురపల్లి వెంకటేశం, నిమ్మల నాగేష్, చెక్క నరసింహ, బైక్ ని నరేందర్ ,మీసుగు గోపాల్, జెట్టి కృష్ణ, చింతల లింగస్వామి, నూతి సైదులు, ఉప్పరమోని లింగస్వామి, ఇటుకల కార్తీక్, కట్ట వెంకటేష్, చింతల దశరథ, ఏనుగు గణేష్ ,కిష్టం నవీన్, భూపని మల్లేష్, జెట్టి గణేష్, కట్ట శివ ,గోస్కొండ లింగస్వామి, నూకం వంశీ, బద్దం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

పెన్ పహాడ్ ప్రతినిధి మే 8 (ప్రజా జ్యోతి):
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం పెన్ పహాడ్ మండలంలోని మహమ్మదాపురం,ధర్మాపురం, రంగయ్య గూడెం, భక్తాలాపురం, నూర్జహన్ పేట, గాజుల మల్కాపురం, చీదెళ్ల, తంగేళ్ళగూడెం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. బి ఆర్ ఎస్ బిజెపి వ్యతిరేక విధానాలకు ప్రజలు విసిగిపోయారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వెంట ఉన్నారని పేర్కొన్నారు. పోరాడి సాధించిన రాష్ట్రాన్ని కెసిఆర్ అవినీతిమయం చేశారని ఆరోపించారు. జిల్లాలో మంత్రి జగదీష్ రెడ్డి అభివృద్ధి పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతామన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్



రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.గ్రామాల్లో సమస్యలు తీష్ట వేశాయని ఆ పార్టీల నాయకులు దోచుకుని దాసుకునేందుకు ప్రాధాన్యత ఇచ్చారని విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని దేశానికి రప్పించి ప్రతి ఒక్కరి ఖాతాల్లో పది లక్షలు జమ చేస్తానన్న మోడీ హామీ ఏమైందన్నారు .ఇంటికో ఉద్యోగం ఇప్పిస్తానని కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారని తెలంగాణ యువతను బిఆర్ఎస్ మోసం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని జిల్లాకు మంత్రి గా జగదీష్ రెడ్డి చేసింది ఏమి లేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి, పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, నల్లపు రామ్మూర్తి, శేషు లక్ష్మి, గోదాల రంగారెడ్డి, ఎడ్ల వెంకట్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, మామిడి వెంకన్న ,సముద్రాల రాంబాబు, సైదులు, పిన్నమనేని కోటేశ్వరరావు, బిట్టు వీరయ్య, కుందూరు వెంకటరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, ఆర్తి కేశయ్య, ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, చింతం వెంకటేశ్వర్లు, తొగరు వెంకటేశ్వర్లు, ముత్తినేని శ్రీనివాస్ , భరత్, రాంబాబు, చంద్రం ,గాంధీ ,ఉప్పలయ్య, బొల్లికొండ వీరస్వామి, మనీ, భూక్య జామ, రవీందర్, మాజీ ఎంపీటీసీ రమేష్ ,వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారూ

## కోటగిరిలో ఉపాధి హామీ పనుల వద్ద బీజేపీ విస్తృత ప్రచారం

– బాన్సువాడ బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ



**కోటగిరి, మే 8, ప్రజాజ్యోతి ,** జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బాన్సువాడ బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ ప్రచారం నిర్వహించారు. గత పది ఏళ్లలో కేంద్రంలోని బిజెపి సర్కారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి పార్టీ చేపట్టబోయే పనులకు సంబంధించిన పార్టీ మేనిఫెస్టోను ఉపాధి కూలీలకు వివరించారు. ఉపాధి కూలీల వద్దకు బిజెపి నాయకులు మోడీ మాస్కులు ధరించి వెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశం కోసం మోడీ మోడీ కోసం మనం అనే నినాదంతో బిజెపి నాయకులు మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం మండల బిజెపి పార్టీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన కొందరు యువకులు బిజెపి పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... 60 ఏళ్ల కాంగ్రెస్ పలనా కాకుండ గత పది ఏళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారని భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలిపారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇతర దేశాలకు భయపడుతూ భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో కనీస గుర్తింపు తీసుకు రావడంలో విఫలమయ్యారని మండి పడ్డారు. మోడీ వచ్చాక గత పది సంవత్సరాలుగా భారతదేశం ఎదురులేని శక్తిగా ఎదుగుతుందని ప్రపంచ దేశాలు ప్రస్తుతం భారతదేశాన్ని చూసి మోడీ లాంటి పవర్ ఫుల్ నాయకుడు తమకుంటే బాగుంటుందని అనుకుంటున్నారన్నారు. కరోనా కష్ట సమయంలో 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశానికి మోడీ ప్రభుత్వం ఉచితంగా కరోనా టీకాలు ఇవ్వడం కాకుండా ఇతర దేశాలకు సైతం టీకాలు సరఫరా చేసి అండగా నిలిచిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరించిన పాలన విధానాలు మోడీని యూనివర్సల్ లీడర్ గా మీరు తెచ్చాయని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం దేశంలో మోడీ మానియా నడుస్తుందని మరోమారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఈసారి నాలుగు వందలకు పైగా ఎంపీలను గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మరోసారి బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలకు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శ్యామల కులకర్ణి ,బిజెపి బాన్సువాడ నియోజకవర్గం కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ ,కో కన్వీనర్ గాండ్ల శ్రీనివాస్, కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏములు నవీన్, సీనియర్ బిజెపి నాయకులు పుల్లెల మోహన్ రావు, మామిడి శ్రీనివాస్, హాగిరి రావు దేశాయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దవులయ్య, గోగినేని శ్రీనివాస్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం



**నాగిరెడ్డిపేట మే 08(ప్రజా జ్యోతి)** జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు కోసం బుధవారం మండలంలోని బొల్లారం, మెలకుంట తండా,ఆత్మకూరు, గ్రామలలో మండల అధ్యక్షుడు సత్యబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిజెపి పథకాల గురించి వివరిస్తూ ఉపాధి హామీ కూలీలకు మరియు ఇంటింటి ప్రచారం చేసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ తిరుగుతూ నరేంద్ర మోడీ, బీబీ పాటిల్ అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. బీబీ పాటిల్ గెలిస్తే సామాన్యుడి గెలిచినట్టేనని చెప్పారు. జహీరాబాద్ లో కమలం జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు గత పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను తీసుకురావడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ తో 10 లక్షల వరకు ఉచిత వైద్యం, ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, ఉపాధి హామీ కూలీలకు 300 రూపాయలు కూలి, ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల ఉచిత బియ్యం పంపిణీ, అయోధ్య రామాలయ నిర్మాణం, ఓసి లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్, ప్రతి పంటకు వరికి మద్దతు ధర పెంచడం, రైతులకు 6000 రూ.ల పెట్టుబడి సహాయం, గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీలు, బాత్రూంలు,వీధి దీపాలు, లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. భారతదేశం మునుముందు కూడా శరవేగంగా అభివృద్ధి చెందాలంటే దేశంలో ప్రధానిగా నరేంద్ర మోడీ గారినే మూడవసారి కూడా ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజమోహన్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు శెట్టిగారి అంజయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,శేఖర్, రాజి రెడ్డి,నరేందర్ రెడ్డి,దేవిసింగ్, సదానంద రెడ్డి, వెంకట్రాంరెడ్డి, కార్యదర్శి మల్లేష్ ,బిజేవైయం మండల అధ్యక్షులు రాజా గౌడ్, బూత్ అధ్యక్షులు సంతోష్, బాలరాజు, సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి మండలం గర్గుల్‌లోని

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 8.** కామారెడ్డి మండలం గర్గుల్ లోని అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. అంగన్వాడి భవనం శిథిలావస్థలో ఉండడంతో మరమ్మత్తులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అంగన్వాడి భవనం సమీపంలో మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలని కోరారు. అంగన్వాడి మరమ్మతుల పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం సమీపంలో రెండు వృక్షాలు ఏపుగా పెరిగి విద్యుత్ వైర్లకు గాలీ వేచిన సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వృక్షాల కొమ్మలను తక్షణమే తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మహిళ, శిశు, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి బావయ్య, పంచాయతీ రాజ్ ఏఈ ఆదిత్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ కార్యకర్త సురేఖ, అధికారులు పాల్గొన్నారు.

### 48 గంటల నుంచి ఎన్నిక ముగిసే వరకు

## ఎటువంటి సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించడం నిషేధం

– కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 8.** భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ననుసరించి పోలింగ్ రోజు ముందు 48 గంటల నిశ్శబ్ద (సైలెన్స్ పీరియడ్ ) కాలం అత్యంత కీలకమని, అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఎన్నికల సంఘం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రోసిజర్ లో పేర్కొన్న విధంగా పోలింగ్ కు 72 గంటలు , 48 గంటల ముందు తు.చ తప్పక పాటించవలసిన నిబంధనలను వివరిస్తూ సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఆబ్కారీ, వాణిజ్య పన్నులు, ఆదాయ పన్ను అధికారులు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములు, వ్యయ నియంత్ర అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నెల 13 న సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియనుండగా, అంతకు ముందు 48 గంటల నుంచి ఎన్నిక ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధమని, ఐదుగురికి మించి ఒకే చోట గుమికూడరాదన్నారు. ప్రచార సమయం ముగిసిన వెంటనే ఇతర నియోజక వర్గాలవారు వెళ్లిపోవాల్సి ఉంటుందన్నారు. కల్యాణ మండపాలు, మ్యారేజ్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, లాడ్జిలు, అతిథి గృహాలలో తదితర ప్రాంతాలలో ఇతర నియోజక వర్గ ప్రాంతాల వారిని గుర్తించి పంపించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను మరింత పటిష్టం చేసి ఇతర నియోజక వర్గ వాహనాలు ప్రవేశించకుండా డబ్బు, మద్యం, కానుకలు వంటివి అక్రమ రవాణా జరగకుండా ముమ్మర తనిఖీ చేయాలని, 50 వేల పైగా నగదు, 10 వేల పైగా వస్తువులు రవాణాను గుర్తించి స్వాధీనపరచుకొని కేసులు నమోదు చేయాలని బృందాలకు సూచించారు. ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభపెట్టడం, ఓటర్లను పోలింగ్ స్టేషన్లకు వాహనాలలో తరలించడం శిక్షార్హ నేరమని అటువంటి సంఘటనలపై తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పోలిసు అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ నెల 11, 12 తేదీలలో రాత్రి వేళలో ప్రత్యేక నిఘా పెట్టి సి-విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సమీప ప్రాంతాలలో ఎటువంటి ప్రచారం చేయరాదని సూచించారు. ఓటు గోప్యత దృష్ట్యా మీడియా ఫోటోలు తీయరాదని కలెక్టర్ కోరారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



**రుద్రూర్, మే 8 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాలల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు జహిరాబాద్ పార్లమెంట్ బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కు మద్దతుగా జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామ శివారులోని చెరువు కట్ట వద్ద ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి జహిరాబాద్ పార్లమెంట్ బీఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ ఎస్ యువ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ నారోజీ గంగారాం, మండల పార్టీ అధ్యక్షులు పత్తి లక్ష్మన్, అక్కపల్లి నాగేందర్, నేరగంటి బాలరాజ్, తోట సంగయ్య, కాసుల పోశెట్టి, వెంకటేష్, షాదుల్, దేవుడు గంగారాం, నడిపి సాయిలు, మీసేవ శంకర్, సత్యానందం, బోయి సాయిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతిలో ఉత్తమ

## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం



**నాగిరెడ్డిపేట మే 08(ప్రజా జ్యోతి)** మండలంలోని మోడల్ స్కూల్ లో పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థినికి బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. గోపాల్ పెట్ గ్రామానికి చెందిన నబిల్ అహ్మద్ ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 10 జిపిఏ కు గాను 9.7 సాధించి మండలంలో రెండవ స్థానంలో నిలిచాడని రానున్న రోజుల్లో అత్యున్నత స్థాయికి ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఇమాం, గోపాల్ పెట్ టౌన్ అధ్యక్షుడు శేఖర్, నాయకులు గులాం హుస్సేన్, సుధాకర్, విక్రమ్, ఫారూఖ్, సంతోష్, బాషుమియా తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి టౌన్ మే 8.** బుధవారం కామారెడ్డి మండల వైస్ ఎంపీపీ ఊరుదొండ నరేష్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన నరేష్ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.

### 400 మంది షబ్బీర్ అలీ

## ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 8.** బుధవారం కామారెడ్డి నియోజకవర్గం గార్గుల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం, మ్యాదరి సంఘం, గంగపుత్ర సంఘం, ఒడ్డెర సంఘం, శాంతి నగర్ కాలనీలో సభ్యులు, రెడ్డి సంఘ సభ్యులు సుమారు 400 మంది రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.

## పిట్లంలో బీజేపీ నాయకుల ఎన్నికల ప్రచారం



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 8** జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని వ్యాపార సముదయాలలో బుధవారం జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు ఓటు వేయాలని బిజెపి నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్, పిట్లం మండల బీజేపీ నాయకులు జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు అశోక్ రాజ్, సీనియర్ నాయకులు జగదీష్, మద్దెల నవీన్, మంచి శశిధర్, పిట్లం టౌన్ అధ్యక్షులు శివ, నాయకులు రవి చంద్ర, విజయ భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్య దర్శి గుండా సాయి రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ కామారెడ్డి

## జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 8** బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్సీ సేల్ అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .వారికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్సీ సేల్ అధ్యక్షులు ఆరుట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చూసి ఆకర్షితులై ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. నాతోపాటు పదిమంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఆరు గ్యారంటీలలో ఇప్పటివరకు ఐదు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని చెప్పింది చెప్పినట్టుగా అమలు చేస్తున్నారని అందుకే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని తెలిపారు.

## రాజకీయ ప్రకటనకు అనుమతి తప్పనిసరి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 8.** లోక సభ ఎన్నికలలో జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గం నుండి పోటీలో నిలిచిన అభ్యర్థులు పోలింగ్ కు రెండు రోజుల ముందు అనగా ఈ నెల 12,13 తేదీలలో రాజకీయ ప్రకటనలకు సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో ప్రసారానికి జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు అనుమతి పొందవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం రాజకీయపరమైన ప్రకటనలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందవలసి ఉంటుందని స్పష్టం చేశారు. చివరి క్షణంలో జారీ చేసే రాజకీయ ప్రకటనలు ఓటర్లను తప్పుదారి పట్టించిన సందర్భాలలో బాధిత అభర్థులు అటువంటి ప్రకటనలపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉండదని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఆవేశపూరితంగా, తప్పుదారి పట్టించే లేదా ద్వేషపూరిత ప్రకటనలతో ఓటర్లు ప్రభావితంకాకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని 324 నిబంధన ననుసరించి భారత ఎన్నికల సంఘం ఈ నిర్ణయం చేసిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు, పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు ప్రింట్ మీడియా ప్రకటనల (కంటెంట్) ను జిల్లా ఎంసిఎంసి కి రెండు రోజుల ముందు నుంచి సమర్పించి ఆమోదం పొందాలని,న ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## ప్రియాంక గాంధీ సభను విజయవంతం చేయాలి



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 8** జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం అల్లాపూర్ గ్రామలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలన్ నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కామారెడ్డి వెల్లి సభ విజయవంతం చేయాలి అన్నారు. కామారెడ్డి లో ఈ నెల 10న కాంగ్రెస్ కీలకనేత ప్రియాంక గాంధీ సభను కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోలన్ నాగేందర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే మొట్ట మొదటిసారిగా సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా కు రావడం సంతోషకారామని ఆయన అన్నారు. అల్లాపూర్ గ్రామంలోని బుధవారం నాడు నిర్వహించిన యువజన కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జహీరాబాద్ లోక్సభ ఎన్నికల్లో సురేశ్ షెట్కార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాపిరెడ్డి, మరియు మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు మల్లేశం, మాజీ ఎంపీటీసి లింగం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కస్టు) ఆధ్వర్యంలో పుస్తకం విడుదల

– బీజేపీ బందీఖానా నుండి దేశాన్ని

విముక్తి చేద్దాం పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 8** జుక్కల్ మండల కేంద్రంలో నేడు బీజేపీ బందీఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్య అధితిగా జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మికాంత రావు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇండియా కూటమి బలపర్చిన పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలుపు కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు ) పుస్తకం ద్వారా ప్రజలను చైతన్యం చేయడం ముందుకు వచ్చినదుకు ధన్యవాదములు తెలిపారు,ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ గొండ మాట్లాడుతూ... ఈ పుస్తకం ముఖ్య ఉదేశ్యం బీజేపీ బందీఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం ఇప్పుడు ఉన్న దేశ పరిస్థితి చలా తీవ్రంగా ఉంది ఎన్నికల పండగ వాతావరణం లో దేశ ప్రజలు ఉన్నారు. కావున ఓటుతో బీజేపీ ని ఓడిద్దాం, మతరాజ్యం వద్దు ప్రజాస్వామ్యమే ముద్దు, అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బీజేపీ ని ఓడిదాం ప్రజా వ్యతిరేక మోడీ పాలనకు చరమగీతం పాడుదాం, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ఈ పుస్తకాలు లో పదేళ్ల మోడీ పాలనా పూర్తి వివరాలతో లికించడం జరిగింది. ప్రజలందరూ చదివి చైతన్య అవడం దేశానికి చాలా అవసరం ఉంది ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అజయ్ కూమర్, కాంగ్రెస్ నాయకులు, సిపిఎం నాయకులు తదితరులు పాల్గున్నారు.

# దుబ్బాకలో కాంగ్రెస్ జోష్

- మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం
- ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారం
- రాయపోలు అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీ, రోడ్ షో.
- స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
- వినూత్న రీతిలో మత్స్యకారుల ర్యాలీ
- దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో ర్యాలీకి హాజరైన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి
- నీలం మధును గెలిపించి... రాహుల్ కి గిఫ్ట్ ఇవ్వాలి
- కార్నర్ మీటింగ్‌లో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి



**రాయపోల్ మే 8 (ప్రజా జ్యోతి):** మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం, రోడ్ షో బుధవారం దుబ్బాక నియోజకవర్గంలో ఉత్సాహంగా కొనసాగింది. రాయపోలు మండలం అంబేద్కర్ చౌరస్తా నుంచి పలు కాలనీలు, సెంటర్ల మీదుగా రోడ్ షో కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముదిరాజ్ సంఘం, మత్స్యకారులు వినూత్నంగా చేపల వలతో ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచార రథంపై దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చేరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు.రాయపోల్ కాంగ్రెస్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, గాల్ రెడ్డి, రాయాపోల్ మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**నీలం మధును గెలిపించి... రాహుల్ కి గిఫ్ట్ ఇవ్వాలి : మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మనం ఏమైనా ఇవ్వాలనుకుంటే మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించి గిఫ్ట్ ఇవ్వాలని మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి విజ్ఞప్తి చేశారు. దుబ్బాక నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారంలో భాగంగా రాయపోల్ కార్నర్ మీటింగ్ లో శ్రీహరి మాట్లాడారు. మన దేశం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ మండుటెండలో దేశమంతా 4500 కిలోమీటర్లు నడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఉత్తర భారతదేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ వేవ్ ఉందని ఇంటెలిజెన్స్, సర్వే రిపోర్ట్ లు చెబుతున్నాయని, రాష్ట్రంలో కూడా ఎంపీ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే దుర్మార్గ పాలనను తుద ముట్టించామో? ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయ ఢంకా ముగించేందుకు శ్రమించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఒకప్పుడు రాజకీయాలు వేరు, ఇప్పటి రాజకీయాలు భిన్నంగా ఉన్నాయని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు జరిగేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వెళ్తున్నారని, ఈ క్రమంలోనే బిసి యువనేత నీలం మధు ముదిరాజ్ కు మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. 80శాతం మంది ఉన్నామని, అవకాశాలు ఇవ్వడం లేదని ప్రతిసారి వేదికలపై చెబుతుంటాం, కానీ బీసీ బిడ్డ నీలం మధు రూపంలో అవకాశం వచ్చిందని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపిస్తే పార్లమెంటులో వెనుకబడ్డ జాతుల గొంతుక అయి అభివృద్ధి దోహద పడతాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో కాంగ్రెస్ హామీలు అమలుతో పేదలకు మేలు జరిగిందన్నారు. ఎన్నికల తర్వాత దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి తన వంతుగా దోహదపడుతానని తెలిపారు.

**ఆలోచించి ఓటెయ్యండి.. ఎంపీ అభ్యర్థి నీలం మధు**

రైతుల కన్నీళ్ళకు కారకుడైన వ్యక్తి కావాలో.. ప్రజల కోసమే సేవ చేస్తున్న వ్యక్తి కావాలో? ఒక్కసారి ఆలోచన చేయాలని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు అన్నారు. రాయపోల్ కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. గరీబోళ్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిలబడుతుందన్నారు. బిజెపి మాత్రం ఆదాని అంబానీల కోసం పనిచేస్తోందన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే ధరలు మరింతగా పెరిగిపోతాయని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించండి.. మెదక్ ప్రాంత అభివృద్ధికి పాటుపడతానని ఎంపీ అభ్యర్థి నీలం మధు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుచేసి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండలం అధ్యక్షులు తప్పెట సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య రాయపోల్ మండల అధికార ప్రతినిధి సుంచనకోట కృష్ణ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కృష్ణారెడ్డి గ్రామ అధ్యక్షుడు విజ్ఞాన్ రేకుల లక్ష్మిరెడ్డి భూపతి రావు సిద్దంకి దయాకర్ రెడ్డి అనిల్ గౌడ్ గొల్లపల్లి మహేష్ సేవాదళ్ అధ్యక్షులు మాదాస్ రాములు గౌడ్ మాదాస్ బండి నర్సాగౌడ్ గడ్డి వెంకట్ రెడ్డి లింగారెడ్డిపల్లి స్వామి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సాజిద్ మండల యువజన నాయకులు దుర్గాప్రసాద్ కొంగరి దయాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీల మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలి

-మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 8:** కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధురాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి శివారులోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నీలం మధు ముదిరాజ్ ఒక బిసి పేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని అన్ని వర్గాల ప్రజలు నీళ్ల మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ ఇండ్ల విషయంలో కట్టించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ పక్కా నెరవేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్ల శ్రీనివాస్ గౌడ్, గాండ్ల కృష్ణ, సున్నం సతీష్, వెంకటేష్, శ్రీనివాస్ రావు, సుంకే సత్యనారాయణ, తదితరులున్నారు.

## బి ఆర్ఎస్‌కు షాక్ కాంగ్రెస్లో చేరిక



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 8** ధర్మసాగర్ గ్రామం నుంచి బిఆర్ఎస కార్యకర్తలు నాయకులు సుమారు 50 మంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందపల్లి రాజు ఆధ్వర్యంలో నర్సాపూర్ క్యాంప్ ఆఫీస్ లో శ్రీమతి కొండ సురేఖ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మాజీ ఉపసర్పంచ్ యాదవ రెడ్డి .నాయి బ్రాహ్మణ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు స్వామి వార్డు మెంబర్ హెంలా కార్యకర్తలు రమేష్ రాము లక్ష్మణ్ ప్రదీప్ గౌడ్ నరసింహులు గౌడ్ రాయగిరి గౌడ్ పవన్ ప్రతీప్ వారిలో ఉన్నారు అలాగే వెల్మకన్య గ్రామం నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కూడా కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు చేరిన వారిలో రెడ్డి నర్సింలు విజయకుమార్ సాకలి వెంకటయ్య .బాలరాజ్. వార్డ్ మెంబర్ రెడ్డి రమేష్. సర్జన రాములు .ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కైత లక్ష్మణ్ మాజీ సర్పంచ్ జాజాల ప్రకాష్ రాములు. కాజీపేట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 8** కౌడిపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షులు రామా గౌడ్ ఇంచార్జ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నర్సాపూర్ కెసిఆర్ రోడ్ షో కార్యక్రమానికి తరలి వెళ్లారు ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు రామ గౌడ్ ఇంచార్జ్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయలేదని ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారని మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి రెండు లక్షల మెజారిటీతో గెలుపు ఖాయమని మెజార్టీ కోసమే పనిచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా జడ్పిటిసి కవిత అమర్ సింగ్ మాజీ ఎంపీపీ రుద్రప్ప జిల్లా టిఆర్ఎస్ నాయకులు మహిపాల్ రెడ్డి చీలు ముల రాజీవ్ రెడ్డి. కౌడిపల్లి యువ నాయకులు పోల నవీన్ కుమార్ చల్లా మంగలపర్తి సందీప్ మాజీ కోఆప్షన్ రహీం కొండల్ రెడ్డి సాయ గౌడ్ కుదుబొద్దీన్ సోషల్ మీడియా కన్వీనర్ ప్రతాప్ గౌడ్. VSLR యువసేన అధ్యక్షులు మహబూబ్ మహేష్ గౌడ్ సారా కిషోర్ గౌడ్ గౌ రెడ్డి బెంద్ది రాజయ్య మాధవ రెడ్డి సంగప్ప శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**బిఆర్ యస్ నాయకులు తుమ్మల కనకయ్య**

**మర్కూక్ మే 08(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలము శివార్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొలిపాక సోమయ్య ( 106) మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి తుమ్మల లక్ష్మీ నర్సమ్మ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్యముదిరాజ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి ఖర్చుల నిమ్మితం 5వేల రూపాయలు ఆర్థిక సాయంఅందజేశారు. వీరితో పాటు గోగు మల్లేష్, బచ్చల సతీష్, బచ్చల జహంగీర్,కనమైన రాజు,పుట్ట సతయ్యనారాయణ మర్రెగాళ్ల శేఖర్, వడ్డరి రాజు,తదితరులు పాల్గొన్నారు.



## గాలి అనిల్ కుమార్ గెలుపు ఖాయం



**అల్లాదుర్గం మే 08 (ప్రజాజ్యోతి):** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యునిగా బి ఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గెలుపు ఖాయమని ఏఎంసి చైర్మన్ డిబి నాగభూషణం ,మాజీ ఎంపీపీ రామా గౌడ్, టిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, ఎస్ శ్రీధర్ లు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బుధవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థి అనిల్ కుమార్ గెలుపుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ప్రతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అహర్నిశలు శ్రమిస్తున్నారు .కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో గద్దెనెక్కి ఆరు గ్యారెంటీల అమలులో కాలయాపన చేస్తున్నారన్నారు. రైతు భరోసాలు జాప్యం రైతు రుణమాఫీకి డెడ్లైన్లు పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఓట్లు లేకుంటే కేసీఆర్ మీద తిట్లతో రోజుకొక పూటకు ఒక్క మాటతో తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నట్లు తెలిపారు. దీని ప్రజలు అందరు గమనిస్తున్నారని మీకు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీ దొందు దొందేనని తెలంగాణకు చేసింది ఏమీ లేదని అన్నారు .అందరు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. సురేష్ షెట్కర్, ఒక్కసారి బీబీ పాటిల్ రెండుసార్లు ఎంపీగా ఉండి నియోజకవర్గంలో వెలగబెట్టింది ఏమీ లేదన్నారు. ఈసా రి నియోజకవర్గం ప్రజలు కొత్త అభ్యర్థి తెలంగాణ ఉద్యమకారుడు గాలి అనిల్ కుమార్ ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఆందోల్ నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

## రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యే మార్పు వచ్చింది



✻ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలన రివర్స్ గేర్ లో నడుస్తుంది

✻ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రం లోని శివానుభవ మండపంలో బుధవారం బిఆర్ఎస్ కు మద్దతూ గా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమావేశం జరిగింది. హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ఫేక్ ప్రచారాలు చేయడం లో బీజేపీ అభ్యర్థి దిట్ట అని వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు.ఊపిరి ఉన్నంత వరకు సిద్దిపేట కోసం పనిచేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ మీద కోపంతోని బీజేపీ పార్టీ కి ఓటు వేస్తే పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టే అవుతుందన్నారు.సిద్దిపేట లో జరిగే హిందూ ధర్మ పరిరక్షణ లో ఉన్నానన్నారు భవిష్యత్తులో ఉంటాను అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలన రివర్స్ గేర్ లో నడుస్తుందన్నారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతు బంధు ఇచ్చాడు అని ఈ ప్రభుత్వంలో ఇంకా రైతుబంధు రాలేదు.. ఇదేనా మార్పు అని విమర్శించారు.బీజేపీ అభ్యర్థి దుబ్బాక లో ఏమీ చేయలేదన్నారు.సిద్దిపేట అభివృద్ధి కోసం వెంకట్రామ రెడ్డి నిత్యం పని చేస్తారు అన్నారు. ప్రేమతో సిద్దిపేట కు రావడం లేదు అని మనల్ని దెబ్బ తీసేందుకే వస్తున్నారు అన్నారు.బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణ కు గాడిద గుడ్డు ఇచ్చినాయన్నారు. రిజర్వేషన్ లు, మతం పేరిట బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నారు అన్నారు.గ్యారంటీలను ఎగబెట్టాలనే డ్రామా తో దివాళా తీసింది చెప్పడంతో పెట్టుబడులు రావడం లేదు.. అందుకే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది అన్నారు.జిల్లాలు రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుబల శ్రీశైలంకు మద్దతుగా ప్రచారం



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక:** కార్మికుల కోసం నిరంతరం పోరాడుతూ వారి హక్కుల సాధనకై మెదక్ పార్లమెంటు స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబల శ్రీశైలంను గెలిపించాలని దుద్దెడ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఓటర్లను కోరారు. బుధవారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి దుబల శ్రీశైలం కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు ఎండ, వాన తేడా లేకుండా పనులు చేస్తారని, కార్మికులు లేకుంటే అసలు నిర్మాణ రంగమే కుంటుపడుతుందని, అలాంటి కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోకుండా చిన్న చూపు చూస్తున్నాయని తెలిపారు. రోడ్డు రోలర్ గుర్తుకు ఓటేసి గెలిపిస్తే కార్మికుల గలాన్ని పార్లమెంట్లో వినిపిస్తారని, కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నబి సాబ్, అధ్యక్షులు పిల్లి భూపాల్, ఉపాధ్యక్షులు తిరుపతి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గజ్వేల్ శ్రీనివాస్,పిల్లి మల్లేశం, పిల్లి పర్శ రాములు,గజ్వేల్ ఐలయ్య, పిల్లి పర్శా రాములు, కొమ్ము రాజు, పిల్లి యాదగిరి, బాల్నార్సు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధుకు మద్దతుగా ప్రచారం



**ప్రజా జ్యోతి సిద్ధిపేట కొండపాక :** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండల కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారబోయిన పర్శరాములు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## పాములపర్తిలో బిఆర్ఎస్ ప్రచారం

**మర్కూక్ మే 08(ప్రజాజ్యోతి ):** మర్కూక్ మండలం పాములపర్తి ఎస్సీ కాలనీలో బిఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ఎంపీపీ పాండు గౌడ్ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలతో ఎంపీపీ పాండు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని అన్నారు, ఆరు గ్యారెంటీల పేరుతో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల ను మోసగించిందని నాలుగు నెలల కాలంలోనే త్రాగు సాగునీరు అందించడంలో విఫలం అయిందని అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలతో ముచ్చటించారు. అభివృద్ధి విషయంలో గజ్వేల్ 50 సంవత్సరాలు ముందుకు వెళ్లిందని ఈసారి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకొని ఇంకా అభివృద్ధి పనులు సమకూర్చుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మేకల కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, బిఆర్ఎస్ నాయకులు చెక్కల రాములు,చెక్కల చంద్రం, దుర్గా ప్రసాద్ గౌడ్,జుట్టు సుధాకర్,చెక్కల కరుణాకర్ సిలివెరి శ్రీనివాస్ గౌడ్,సోమ వెంకటేశం,ఎడెల్లి మల్లేశం,మేకల శ్రీనివాస్,చిన్న బోయిని లక్ష్మణ్ ,బాలస్వామి,నీల యాదగిరి తాడెం గణేష్, చెవిటిదాని బిక్షపతి,కర్రోల రవి,స్వామి,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ షెట్కర్ గెలుపుకు ఇంటింటా ప్రచారం

**అల్లాదుర్గం మే 08 (ప్రజాజ్యోతి):** జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపు కోసం అల్లాదుర్గం మండలంలోని ముస్లా పూర్ గ్రామంలో బుధవారం నాడు కాంగ్రెస్ నాయకులు సురేష్ సెట్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఇందులో భాగంగానే ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని ఆగస్టు 15వ తేదీలోగా 2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు .అలాగే ఇల్లు లేని కుటుంబాలకు ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. ఇప్పటికే ఇచ్చిన హామీలలో ఐదు గ్యారెంటీ లను అమలు చేయడం జరిగిందని వారు ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు ప్రచారం చేస్తూ జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కర్ ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అందువల్ల ఓటర్లు సురేష్ శేట్కార్నుఆశీర్వదించి జహీరాబాద్ నుండి ఎంపీ గా గెలిపించేందుకు చేతి గుర్తుకే ఓటు వేయాలని వారు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు చెకిలం సురేష్ సెట్ ,ఉపాధ్యక్షులు నర్సిని నర్సింలు ,పార్టీ సీనియర్ నాయకులు తీగుళ్ల నరసింహారెడ్డి ,పార్టీ కార్యకర్తలు వెంకట్ రాజు ,అజయ్ ,రాజ్ కుమార్ ,మైనుద్దీన్, షరీఫ్ ,మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సంఘమని తదితరులు పాల్గొన్నారు.



## ఊపందుకున్న హస్తం ప్రచారం

**సంగం కుర్దు గ్రామంలో ఇంటింటి ప్రచారం**
**చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా**

యాలాల్ మే 8 ప్రజా జ్యోతి
చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా యాలాల మండలం సంగం కుర్దు గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు



ఆధ్వర్యంలో ప్రచారం ఊపందుకుంది. బుధవారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతోమమేకమై మాడల్ ఈవిఎం లను ఏ విధంగా ఉపయోగించాలో, కాంగ్రెస్ అభ్యర్థిని ఏ విధంగా గెలిపించాలో దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా కాంగ్రెస్ విజయ బావుటా ఎగరవేసిందో అదే తరహాలో పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా క్లీన్ స్వీప్ చేయబోతున్నామన్నారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం కాయమన్నారు. ఆ దిశగా ప్రచారాన్ని ముందుకు తీసుకు వెళ్ళడమే కాకుండా ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్, మహిపాల్, సి.లాలప్ప, రమేష్, వి.లాలప్ప, బాలరాజు, ఎం.వెంకటయ్య, జి.బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్టం కాంగ్రెస్ తో అభివృద్ధి సాధ్యం

**-చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి.**
**-సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వమే దిటయింది.**

నవాబుపేట్ మే 8 (ప్రజాజ్యోతి)
చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి అధిక మెజార్టీ గెలిపించాలని లక్ష్యం తో నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈసారి పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే మా లక్ష్యం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలు పూర్తి చేశామని, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లో రెండు లక్షల రుణమాఫీ చేస్తారని తెలిపారు. రాష్ట్రంలోను, దేశంలోను ప్రతి పేదవానికి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించే ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. ప్రజలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలను నమ్మొద్దని మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మన మండలం అభివృద్ధి చెందాలంటే రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనందం, నయీమ్, మహేష్, పరమేష్, హైమద్, అజుమెదిన్, శంకరయ్య, కిష్టయ్య, నర్సింలు, షాకీర్,ఖాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అందలం అందుకు... బిఆర్ఎస్ నిదర్శనం

యాలాల్ మే 8 ప్రజా జ్యోతి
బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందని తాండూరు మార్కెట్



కమిటీ మాజీ వైస్ చైర్మన్, మండల మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంగం కుర్దు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడంతోపాటు. మాడల్ ఈవిఎం లను ఏ విధంగా వినియోగించాలో గ్రామస్తులకు వివరించారు. బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ వల్ల ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరకపోగా కష్టాలను అందించిందన్నారు. ఆరు గ్యారెంటీ అమలుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఏ గ్యారెంటీని కూడా సక్రమంగా అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జండా ఎగురవేసి తీరుతామన్నారు. రామ మందిరాన్ని అడ్డుపెట్టుకుని వస్తున్నా బిజెపికి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో... సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి

తాండూర్ మే 8 ప్రజా జ్యోతి: తాండూర్ మండలం జిన్ గూర్తి తండా కు చెందిన మూడవ సురేష్,మరో వ్యక్తి సురేష్ అలియాస్ జూల్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా అదుపుతప్పి కిందపడి యు రా రక్తపు గాయాల కావడంతో సురేష్ అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఉన్న తన భర్తను కావాలని బయటకు తీసుకెళ్లడంతోనే తన భర్త మృతికి కారకుడైన సురేష్ అలియాస్ జూల్య అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



## గాలి వాన తో ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోయాయి

– బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి,
– విద్యుత్ స్తంభం విరిగి ఇంటి రేకుల పైన పడి నలిగిపోయిన రేకులు,

నవాబుపేట్ మే 8 (ప్రజా జ్యోతి)
మంగళవారం నాడు సాయంత్రం ఈదురు గాలులతో భారీ వర్షం



కురవడంతో ఓ ఇంటిపై ఉన్న రేకులు గాలిలో ఎగిరిపోవడంతో కుటుంబం రోడుపాలైంది.మండల పరిధిలోని ముబారక్ పూర్ గ్రామంలో ఒక కుటుంబం నివసిస్తున్న ఇంటిపై ఉన్న రేకులు గాలికి లేచిపోవాడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ఉన్నారు.కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం వడ్డే నాగమణి బుచ్చయ్య చెందిన కుటుంబం ఓ రేకుల ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నారు.సాయంత్రం బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో ఇంటి పైనున్న రేకులను గాలికి తొలగిపోయాయని తెలిపారు. ఎగిరిపోయిన రేకులు ఎక్కువ దూరంలో పడటం రేకులన్నీ పనికి రాకుండా పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గాలి వాన రావడంతో ఇంటి పైకప్పు



తొలగడం వలన ఇంటిలో ఉన్న విలువైన వస్తువులు నిత్యవసర సరుకులు వర్షానికి పాడైపోయినాయని ఇంటిలో సుమారుగా 50 వేల వరకు ఆస్తి నష్టం జరిగిందన్నారు. సోమవారం రాత్రి వర్షానికి ఇంటి యజమానులు తమ పిల్లలతో ఓ మూలన తలదాచుకోవడం జరిగిందని అలాగే బలమైన గాలులతో మనీలా సత్తయ్య గృహం ముందు ఉన్న విద్యుత్ స్తంభంవిరిగి ఇంటి పైకప్పులో ఉన్న రేకులపై పడడం జరిగింది,ఆపైకప్పు రేకులు నలిగిపోవడంతో కుటుంబానికి ఇబ్బందికరంగా మారింది అన్నారు.కాబట్టి ఈ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్‌లాగే కాంగ్రెస్ రైతులను మోసం చేస్తుంది

రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు ఏనుగు సుదర్శన్ రెడ్డి
– తడిసిన వడ్లను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే
– ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి
– ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవు
– రైతు రుణమాఫీ చేయలేదని ఆగ్రహం – కింటాకు 5 కిలోలు కోత
– ఎకరానికి 500 బోనస్ లేదు – సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు

ఘట్‌కేసర్ ప్రజాజ్యోతి మే 8:
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం మాదారం, ఎదులబాద్ గ్రామంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం బస్తాలు తడిసినా విషయాన్ని తెలుసుకుని రైతులను రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. రైతులతో కలిసి ఎక్కడ ఎక్కడ నష్టం జరిగిందో దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రైతులు నెల రోజులుగా వడ్లను ఎండబెట్టి ఎప్పుడు కొంటారని ఎదురు చూస్తున్నారని గత వారం రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు రైతులను పట్టించుకోవడంలేదని, 1600 రూపాయలకు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతు బాధపడుతున్నారని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. దీనికి అంతా కారణం వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రం వాళ్ళు అని, ఇక్కడికి వచ్చి రైతుల గోడు వినాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు రైతులంటే గౌరవం లేదని తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు మొదటి స్థానంలోకి వెళ్తుంది.%జ%బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం మా వంతు సహాయ సహకారాలు రైతుకు ఎప్పుడు ఉంటాయని రైతును బాధపెట్టిన ప్రభుత్వం మనుగడ లేకుండా పోయాయని. సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలియజేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో



రైతుల సమస్యలపై నిరసన ఉధృతం చేస్తామని ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మహబూబ్నగర్‌లో గులాబీ జెండా ఎగరేస్తాం

గూడూరు, మక్త గుడా గ్రామాలలో బిఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం
తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్.
బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి పట్టం కట్టండి.
బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ

కొత్తూరు మే 08 (ప్రజా జ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపించుకొని మహబూబ్నగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన గూడూరు, మక్త గూడ గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత పదేళ్ళ బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. గత పది సంవత్సరాల కేసీఆర్



పాలన, సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఇంటికి అందాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే కరువు కటకట లాడుతుందని అన్నారు. గత కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా పథకాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మహబూబ్నగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్, గూడూరు సర్పంచ్ బి సత్తయ్య, మక్త గూడ సర్పంచ్ కాట్న రాజు, సీనియర్ నాయకులు చిర్రా మధుసూదన్ రావు, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, గుండు సురేష్, చెన్నారెడ్డి, దయ్యాల పాండు, సదానందం, ఎలగని రాములు గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బతుకుల్లో మార్పు రాలేదు : తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై

శేరిలింగంపల్లి,మే08 (ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రభుత్వ మారిన ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షులు అన్నామలై. గచ్చిబౌలి సంధ్యా కన్వెన్షన్ సెంటర్లో ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ (ఫైట్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా అన్నామలై సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో లెట్స్ యునైట్ వికసిత్ భారత్ పేరుతో ముఖాముఖి అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన తెలంగాణ ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు నెలల క్రితం తెలంగాణలో ప్రభుత్వం మారినప్పటికీ ప్రజల జీవన విధానంలో,అవినీతి పాలనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. అవినీతిలో,ప్రజలను దోచుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య ఎలాంటి తేడా లేదని అన్నామలై అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపు, దార్శనికతతో మన దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని ఆయన చెప్పారు. అవినీతికి తావు దేశంలో లేకుండా పాలన అందిస్తున్న ఘనత భారతీయ జనతా పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు సేవ చేయాలనే తపన ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించాలని అన్నామలై కోరారు. మోదీతోనే దేశాభివృద్ధి – కొండా నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ సర్కారులోనే దేశాభివృద్ధి ఉందన్నారు. ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. నరేంద్ర మోదీ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వరంగ బ్యాంకులన్నీ లాభాల బాటలో పయనిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడవ స్థానానికి చేరుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి. ఆయన సోదరి అనితా రెడ్డి, పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్

హైదరాబాద్, మే 08 (ప్రజా జ్యోతి) : ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తలరాతను మార్చే విలువైన ఆయుధం ఓటు అని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13వ తేదీన జరిగే లోక్సభ ఎన్నికల్లో ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రముఖ విద్యావేత్త జ్ఞానభారతి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు, దక్షిణ మండలం



శాంతి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లయన్ జె.రామ రాజు, శారద స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ సి.లక్ష్మణాచారిలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 9వ వార్డులో హస్తం హవా

-ఇంటింటి ప్రచారంలో మంచి స్పందన
-ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
-యువ నాయకుడు బంటు మల్లప్ప

తాండూర్ మే 8 ప్రజా జ్యోతి :
తాండూర్ పట్టణం సాయిపూర్ లోని 9 వ వార్డులో హస్తం హవా కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా 9 వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా 9 వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉందని ప్రస్తుతం అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచార కార్యక్రమంలో కార్యకర్తలు కాలనీ పెద్దలు చురుగ్గా పాల్గొంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన



6 గ్యారెంటీ సంక్షేమ పథకాలను 9 వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేస్తానన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో 9వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పేదలకు అండగా నిలిచే మనసున్న నాయకుడు రంజిత్ రెడ్డి అని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్పీ బాలు,బెజ్జు చెన్నయ్య, వడ్డే ఆనంద్, కుర్వ శీను, బంటు వెంకట్, బంటు రమేష్, వడ్డే బుగ్గప్ప, వడ్డే శేఖర్, బంటు శేఖర్, పిచ్చకుంట్ల బసప్ప,దాసరి నర్సింలు, తూర్పు అమృతప్ప,బి .గిరి, బి నరేష్, బి నర్సిములు తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల నిర్మాణదాత రామచంద్రయ్య కన్నుమూత.

నవాబు పేట్ మే 8 (ప్రజా జ్యోతి) నవాబు పేట్ మండల పరిధిలోని చిడిగిద్దగ్రామానికి చెందిన తలారి రామచంద్రయ్య బీహెచ్ఈఎల్ లో పనిచేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్ఫూర్తిదాయకంగా తీసుకొని నవాబుపేట్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘానికి ఫౌండర్ గా కాకుండా చుట్టుపక్కల ఉన్న ఆయా గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు స్వశక్తితో కృషి చేసినటువంటి మహానుభావుడు మంగళవారం కన్నుమూశారు. బుధవారం రోజు ఆయన అంతే క్రియలు చేయడం జరిగింది. గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు కోసం తానే తన స్వయం శక్తితో విగ్రహాలను ఏర్పాటు చేసి నిర్మించే వారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పుడు ఆయన మన మధ్య లేకపోవడం మన దురదృష్టమని గ్రామస్తులు అంటున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన అడుగుజాడల్లో నడిచిన రామచంద్రయ్య ని మనము కూడా ఒక స్ఫూర్తిదాతగా తీసుకొని అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని గ్రామస్తులు తెలిపారు. చివరిగా తాను బౌద్ధ మతాన్ని స్వీకరించి తన సొంత గ్రామంలో నిర్మించడం అనేది అభినందనీయ విషయం అన్నారు. సంఘం శరణం గచ్చామి బుద్ధం శరణం గచ్చామి ధర్మం శరణం గచ్చామి నీతి సూత్రాలపై పరమపదించడం జరిగింది. ఏ స్వార్థం లేకుండా అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు విషయంలో తన సొంత శక్తితో నిర్మించి ఆయా గ్రామాలకు అందించడం అనేది అటువంటి వ్యక్తి ఈరోజు మన మధ్యలో నుంచి దూరం కావడం ఎంతో దురదృష్టమని గ్రామస్తులు బాధపడ్డారు.



## వంశీచంద్ రెడ్డి గెలుపే లక్ష్యం..

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
కాంగ్రెస్ గెలుపు కోసం కేశంపేట్ మండలంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం
ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి

నందిగామ, మే 08(ప్రజాజ్యోతి)
జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా





కేశంపేట్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేశంపేట్ వచ్చిన ఆయనకు ప్రజలు నీరాజనం పలికారు. హస్తం మన నేస్తం అంటూ 10 ఏండ్లు పరిపాలించిన బీజేపీ, బిఅరెస్ చేసింది ఏమి లేదు దోపిడీ తప్ప, ప్రజలకు మాయమాటలు చెప్పి పబ్బం గడిపరన్నారు, మళ్ళీ వాళ్ళ మాయమాటలను నమ్మి మోసపోవద్దన్నారు, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాంద్ర కాశినాథ్ రెడ్డి, జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఎంపీపీ ఇద్రిస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరేశం మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లు

- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్ల నిర్వహణ



**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే -08:** భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్ యూనిట్ లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వివి ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిట్లు అంటారని, సింబల్ లోడింగ్ యూనిట్ లను ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సింబల్ లోడింగ్ యూనిట్ లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సంబంధితవివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి అందరి సంతకాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తహసిల్దార్ లు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్ లు, ఈ.డి.ఎం. కవిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో ప్రతిఇంటికి లబ్ధి

- ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే ప్రతి ఇంటికి లబ్ధి జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు ల ఆదేశాల మేరకు బుధవారం మంథని మండలం బిట్టుపల్లి, గద్దలపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి చేర్చి వారి మొకంలో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జనగామ నర్సింగరావు, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సీనియర్ నాయకులు పూదరి సర్వేష్, కిసాన్ సెల్ జిల్లా నాయకులు శశిభూషణ్ కాచే, జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న, సింగిల్విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్ల రవి, ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సది, ఆర్ల నారాయణ, యూత్ అధ్యక్షుడు కోరవేన కుమార్, మాజీ సర్పంచ్ రాజ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, నాయకులు ఊట్ల అనిల్, నాగుల రాజయ్య, చంద్రు రాజమల్లు, దొరగొర్ల శ్రీనివాస్, జనగామ సదువలి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**సిరిసిల్ల, మే 9, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పట్టణ పరిధిలోని చంద్రంపేటలో బుధవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ ఎంపీగా ఉన్నప్పుడు సిరిసిల్ల ప్రాంతంతో పాటు కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసి, తెలంగాణ రావడానికి ముఖ్య పాత్ర పోషించారని కొనియాడారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా మహిళలు, రాష్ట్ర మహిళలందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారని, కులసంఘాలకు తన సహకారంతో కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని అన్నారు. పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్ర ప్రజలతో పాటు కరీంనగర్ ముద్దు బిడ్డగా ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నూనె శ్రీనివాస్, మేన సత్యనారాయణ, కోడం నాగభూషణం, తడక వెంకటేశం, ఆడెపు ప్రసాద్, వేముల రాములు, నర్మేట శంకర్, కత్తెరపాక ఎల్లయ్య, ఎర్ర నరసయ్య, తంశెట్టి చందులు ఉన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

- గ్రామ పంచాయితీ సిబ్బంది, మహిళలకు చీరల పంపిణీ



**సిరిసిల్ల, మే 8, (ప్రజాజ్యోతి):** తంగళ్ళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) - రచన ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనిలో గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామంలోని కొంతమంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని, యువతి యువకులతో పాటు గ్రామ పెద్దలతో కేక్ కట్ చేశారు. అనంతరం గడ్డం మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ కాలనీకి అనేకమైన నిధులు ఇచ్చాడన్నారు. అలాగే తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కు, ఈఎస్ఐ హాస్పిటల్, కేంద్ర విశ్వ విద్యాలయం, కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ స్కూల్స్ తో పాటు అనేక మైన నిధులు ఇచ్చిన ఘనత ఏకైక వ్యక్తి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పొన్నం ప్రభాకర్ పాత్ర కీలకమైనదన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్ నరేష్, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి వేణు, తంగళ్ళపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గుగ్గిళ్ళ అభినయ్ గౌడ్, తంగాళ్లపల్లి మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఆడిగొప్పుల రాము, ఇందిరమ్మ కాలని గ్రామ మాజీ వర్డ్ సభ్యులు దూస మహేందర్, గోరింటాల మాధవి రాజమల్లు, కో0పెల్లి శ్యామ్, శ్రీరామ్ అంబదాస్, ఎన్నాం నరేష్, ఎనగందుల శ్రీకాంత్, చిలుక శ్రీనివాస్, అడిగొప్పుల యమున, జంగంపల్లి భాగ్యలక్ష్మి, సంపతి శ్యామల, లగిశెట్టి లక్ష్మి, దికొండ జ్యోతి, శ్రీగద ప్రవళిక, గోవిందు రమ, మంచాల లావణ్య, కస్తూరి లక్ష్మీ, నిహారిక, ఆకువారి అరుణ, తదితరులు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కి బిగ్ షాక్.. 200మందితో మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

- కాంగ్రెస్ అభివృద్ధి పథకాలు పేదలకు వరం
- బీఆర్ఎస్‌కి రాజీనామా చేసిన బుర్ర రమేష్
- బీఆర్ఎస్ నిర్వీర్యానికి ఇది సంకేతం
- నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్





**జమ్మికుంట, మే8( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు మాజీ సర్పంచ్ బుర్ర రమేష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి సుమారు 200 మంది కార్యకర్తలతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు..సిరిసేడు లో మాజీ సర్పంచ్ రమేష్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకత్వంపై విసుగు చెంది గత నెల రోజులుగా కార్యకర్తలు, నాయకులు పార్టీలకు రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు..భవిష్యత్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వీర్యం అవుతుందని దానికి సంకేతం సిరిసేడు అని అన్నారు.. సిరిసేడు లో వార్ వన్ సైడ్ అవుతుందని గత చరిత్రను తిరగరాస్తు అత్యధిక ఓట్లతో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా చేరికలు ఉన్నాయని, పెద్ద ఎత్తున పార్టీలో చేరిన గ్రామ శాఖ అధ్యక్షులకు, వార్డు సభ్యులకు, కుల సంఘాల నాయకులకి, మహిళలకి ధన్యవాదాలు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గౌరవం, గుర్తింపు ఉంటుందని, పార్టీకి అందించే సేవలను బట్టి భవిష్యత్తులో వారికి మరిన్ని ఉన్నత పదవులు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు.. అనంతరం మాజీ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి, యువ నాయకుడు సౌమ్యుడు వొడితల ప్రణవ్ నాయకత్వం లో పనిచేయడం ఆనందంగా ఉందని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి సాధారణ పేదవాడి బ్రతికుని మార్చే విధంగా ఉన్నాయని అందుకే బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు.. భవిష్యత్తులో వొడితల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తూ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకు శక్తివంచన లేకుండా పనిచేస్తూ అందరి కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తూ భారీ మెజార్టీని అందిస్తామని నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కి హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నేరెళ్ల కుమార స్వామి, కురిమిండ్ల చిరంజీవి, పర్కాల విజయ్, మరిగిద్ద మొగిలి,రెడ్డి సారంగం, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కోడం రజిత - శ్రీనివాస్, మురహరి రాజు, మాజీ వార్డు సభ్యులు మురహరి పూర్ణచందర్,అనగోని మంజుల - రమేష్, ఆలేటి రమేష్, భోగం చంద్రమౌళి, జోడు రజిత- రాజు,భోగం విజయ- రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బీనవేని చిన్న మహిపాల్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి గొట్టే శేఖర్, బిజెపి నాయకులు మురహరి యాదగిరి, తిరుపతి, మైనార్టీ నాయకులు రఫీ, హుస్సేన్, గపూర్, అంకూస్, తాజోద్దీన్, రాజాక్, గౌడ సంఘం నాయకులు నెరేళ్ల కనకయ్య, శ్రీనివాస్, విశ్వనాథం, నవీన్, ఇతర నాయకులు రాజీర్, తిరుపతి, మొగిలి, మండల పూల-జయమూర్తి, శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీకి దేశమే తొలి ప్రాధాన్యత

- కాంగ్రెస్, బీఆరెస్‌లకు కేవలం వారి కుటుంబాలే ముఖ్యం - పదేళ్ల బీజేపీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది
- ఐదవ ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్ - ఇంటింటికి కేంద్ర బీజేపీ పథకాలు చేరుస్తున్నాం
- అవినీతీ, కుంభకోణాల్లో - కాంగ్రెస్, బీఆరెస్ లకు తేడా ఏమీలేదు
- కాంగ్రెస్, బీఆరెస్‌లు తొడుదొంగలే..సిండికేట్ పార్టీలే.. - తెలంగాణను బీఆరెస్, కాంగ్రెస్‌ల నుండి కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
- కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైంది - భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ









**వేములవాడ, మే 8, (ప్రజాజ్యోతి):** లోక్ సభ ఎన్నికల సందర్భంగా వేములవాడకు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేశారు. ముందుగా రాజన్నను దర్శించుకొని, అనంతరం బాలానగర్ వద్ద ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ సభ వద్దకు చేరుకొని, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.దక్షిణ కాశీ భగవానుడు రాజరాజేశ్వరస్వామిని దర్శించుకోవడం సౌభాగ్యమని, ప్రణామాలు చేశారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసమే ఇక్కడికి వచ్చానని, ఇప్పటివరకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయన్నారు. దేశంలో మూడు దశల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, ఇండీ కూటమికి ఓటమి తప్పదన్నారు. బిజెపి, ఎన్డీయే కూటమి స్పష్టమైన మెజారిటీతో విజయం ఖాయమైందన్నారు. మిగిలిన 4 విడతల్లోనూ బిజెపి, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని, కరీంనగర్ లోక్‌సభ స్థానంలో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజలెవరికీ తెలియదని, కరీంనగర్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయమైందని, అసలు బీఆర్ఎస్ ప్రభావం ఏమీ కనిపించదన్నారు.తెలంగాణలో ప్రజలందరూ నా పదేళ్ల పాలనా తీరు చూశారని, మీ ఓటు వల్లే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసుకున్నామని, జమ్మూ కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమైందన్నారు .రక్షణరంగంలో ఆయుధాలు ఇతర దేశాలకు ఎగుమతి చేసుకుంటున్నామని, మీరందరూ ఓటు వేసి గెలిపించడం వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆర్థిక, వ్యవసాయ రంగాన్ని అణచివేసి సమస్యల వలయంగా మార్చివేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయని, పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. వ్యవసాయాన్ని ఆధునికీకరించి లాభసాటిగా మార్చామని, రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తున్నామని అన్నారు. నానో యూరియా, కిసాన్ సమ్మాన్ నిధితో రైతులను ఆదుకుంటున్నామని, ఆ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం అన్నారు.ప్రతి ఇంటికీ నరేంద్ర మోదీ ప్రభుత్వం పథకాలను చేరేలా పనిచేస్తున్నాం అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు వారి కుటుంబాలే ముఖ్యం అని, భారతీయ జనతా పార్టీ అంటే నేషన్ ఫస్ట్ పార్టీ అని, దేశమే ముఖ్యమని భావించే పార్టీ అన్నారు.కుటుంబం వల్ల, కుటుంబం చేత, కుటుంబం కోసం అనే నినాదంతో ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని, నాణేనికి బొమ్మాబొరుసులాంటివన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతి పార్టీలు. ఆ పార్టీలవి సంతుష్టీకరణ రాజకీయాలు అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి తెలంగాణను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు టీఆర్ఎస్ తెలంగాణ మేలు చేస్తుందని భావించాం అన్నారు. కాని, కేవలం కేసీఆర్ కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ వంశపారపర్య రాజకీయాలతో దేశ ప్రజలను వంచించిందని, పీవీ నరసింహారావు గారిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అవమానించిందన్నారు. పీవీ మరణం తర్వాత పార్థివదేహాన్ని గౌరవించకుండా బయటకు తరలించిందన్నారు.పీవీ నరసింహారావు గారికి భారతరత్నతో గౌరవం ఇచ్చిన ఘనత బిజెపిదే అన్నారు. అవినీతిలో, కుంభకోణాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎటువంటి తేడాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ అవినీతి గురించి మాట్లాడారని, ఓటుకు నోటు కేసులో కాంగ్రెస్ నాయకుడు చిక్కిన తర్వాత కూడా సమగ్ర విచారణ చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి గురించి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ అని, సరైన దర్యాప్తు జరపకుండా బీఆర్ఎస్ ను కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తోడుదొంగలేనని, సిండికేట్ పార్టీలే అన్నారు.డబుల్ ఆర్ ట్యాక్స్ తో ప్రజలను పీడించి ఢిల్లీకి కప్పం కడుతున్నారన్నారు. కాంగ్రెస్ పీడ నుంచి, డబుల్ ఆర్ ట్యాక్స్ నుంచి విముక్తం కావాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయని,కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు హైదరాబాద్ ను దారాధత్తం చేశాయన్నారు. బిజెపి హైదరాబాద్ లో ఎంఐఎంకు ధీటైన పోటీ ఇవ్వడంతో, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎంను గెలిపించేందుకు అనేక పన్నాగాలు పన్నుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ సంతుష్టీకరణ రాజకీయాలు మితిమీరిపోయాయని, అంబేద్కర్ గారు ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం ప్రసాదించిన రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ గండికొట్టి ముస్లింలకు చెందేలా కుట్ర చేసిందన్నారు. రిజర్వేషన్లన్నీ ముస్లింలకే చెందాలని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీలపై తీవ్ర వివక్ష చూపుతున్నారన్నారు.ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాదిగలకు న్యాయం చేయాలని కోరుతుంటే, మాదిగలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లన్నీ ముస్లింలకు చెందాలని మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజల భక్తిశ్రద్ధలు, విశ్వాసాన్ని దేశమంతా గమనిస్తోందని, అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మాణం జరుపుకుంటే తెలంగాణ ప్రాంతం నుంచి ఆలయానికి తలపులు పంపించాం అన్నారు. దీనిపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం దీనిపై ఈర్ష్య, ద్వేషం వ్యక్తం చేస్తోందన్నారు.కోర్టు తీర్పునకు అనుగుణంగా భవ్యమైన రామమందిరం నిర్మాణం జరుపుకున్నామని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రామమందిర నిర్మాణంపై ఇచ్చిన కోర్టుతీర్పును పున:పర్యవేక్షి స్తామంటూ వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే రాచరిక వ్యవస్థకు నిదర్శనంగా కనపడుతోందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. తెలంగాణ ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు.మే 13వ తేదీన కాంగ్రెస్, బీఆర్ఎస్ పాపాలకు బుద్ధి చెప్పాలంటే కరీంనగర్ నుంచి బండి సంజయ్ ని, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్ ని, ఆదిలాబాద్ నుంచి నగేశ్ ని గెలిపించి, మాకు మద్దతు తెలిపాలని కోరారు.

# తెలంగాణకి మోడీ చేసిందేమిటి..?

- టీజేయస్ చీఫ్ కోదండరాం



**మెట్‌పల్లి ప్రతినిధి మే 8 ( ప్రజా జ్యోతి) :** ప్రత్యేక రాష్ట్రం అవిర్భావం తరువాత తెలంగాణకి ప్రధాని మోడీ చేసిందేమిటని టీజేయస్ చీఫ్ కోదండరాం ప్రశ్నించారు. బుధవారం మెట్ పల్లి పట్టణంలో జరిగిన టీజేయస్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రెండు తెలుగు రాష్ట్రాలకు అమలు చేయాల్సిన విభజన హామిల్ని తుంగలో తొక్కరన్నారు. కనీసం వరంగల్ లో ఏర్పాటు చేస్తానన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని కూడా ఏర్పాటు చేయలేదన్నారు. స్వామి సోమనాథం కమీషన్ సిఫారసులు అమలు చేయకుండా , రైతువ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వ్యయసాయాన్ని నిర్వీర్యం చేశారన్నారు. రైతుల్ని, పేదల్ని ఆదుకోకుండా ఒక్క ఆదాని ని, అంబానిని కోటీశ్వరులుగా చేస్తే సరిపోదన్నారు. కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహించడం కోసమే ధరల్ని పెంచి పేద, మధ్యతరగతి వ్యాపారులు కనుమరుగెయ్యేలా కుట్ర చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్రం అందించిన సోనియాగాంధీ కోసం, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల కోసం ప్రస్తుతం ఇండియా కూటమికి టీజేయస్ మద్దతు ఇవ్వడం జరుగుతుందని, తాజా లోక్ సభ ఎన్నికల్లో మన రైతు నాయకుడు జీవన్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. ఈ సదస్సులో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావ్, జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, నాయకులు చింతకుంటా శంకర్, నాయకులు అల్లూరి మహేందర్ రెడ్డి, రెబ్బటి మల్లయ్య యాదవ్, కంతి రమేష్, పసునూరి శ్రీనివాస్, వన్నెల శశి, తెడ్డు ఆనంద్, జిల్లపల్లి దిలీప్, శనిగారపు అశోక్, మ్యాన సతీష్, రాంపల్లి శ్యామ్, రంజాన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో బాచుపల్లిలో విషాదం

**మొదటిపేజీ తరువాయి..**

రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలింది. రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఏడు మృతదేహాలను గుర్తించి వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులను తిరుపతిరావు (20), శంకర్ (22), రాజు (25), రామ్



యాదవ్ (34), గీత (32), హిమాన్ష (4), ఖుషిగా గుర్తించారు. బాచుపల్లిలో గోడకూలిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షంతో ఒక్కసారిగా గోడ కూలినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకురావడం కలకలం రేపింది. బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ వద్ద ఈ మృతదేహాలను గుర్తించారు. బేగంపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## రేషన్ కార్డులు.. ఆ తరవాత ఇందిరమ్మ ఇళ్లు

**మొదటిపేజీ తరువాయి..**

అభ్యర్థి వంశీకృష్ణను గెలిపించాలని వంశీ ఒక యువకుడు, చదువుకున్న వ్యక్తిని అన్నారు. పదిమందికి మంచి జరుగుతుందా అని చూసినోడే ప్రజా నాయకుడని చెప్పారు. కుల బలం, మతబలంతో ఈరోజు తాము రాజకీయాల్లో ఉండాలని రాలేదని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన మూర్ఖత్వాన్ని వెలికి తీసే ప్రయత్నం చేస్తాస్తున్నామని అన్నారు. న్యాయంగా పోయే ఎవరిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టదని చెప్పారు. నాలుగున్నర సంవత్సరాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటదని మీరు కాంగ్రెస్ పార్టీ కాకుండా వేరే ఒక పార్టీకి ఓటు వేస్తే వృధాగానే పోతుందని అన్నారు. అభివృద్ధి జరగాలంటే యువకుడైన మన వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువతను మోసం చేసి బీజేపీ రెండుసార్లు గద్దెనెక్కిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఎంపీగా గడ్డం వంశీని గెలిపిస్తే పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తారన్నారు. పెద్దపల్లిలో ఇవాళ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో కలిసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. శ్రీరాముని తలంబ్రాలు పంపిణీ బీజేపీ ఎన్నికల స్టంటేనన్నారు. మోడీ పాలనలో ధరలు పెరిగాయన్నారు. గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ సెమీ ఫైనల్లో కేసిఆర్ను ఓడించినట్లుగానే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటే అన్నారు. వంశీకృష్ణ ను గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు మాట్లాడుతూ వంశీ గెలిచిన తర్వాత పెద్దపల్లి పార్లమెంటులో ఇండస్ట్రియల్ పార్కు నూటికి నూరు శాతం తీసుకువస్తామన్నారు. అనంతర పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తనను గెలిపిస్తే పెద్దపల్లికి ప్రభుత్వ రంగ సంస్థలను తీసుకువస్తానని స్పష్టం చేశారు.

## మరో రెండురోజులు
# అకాల వర్షాలు

**మొదటిపేజీ తరువాయి..**

కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పోలీసుశాఖ కూడా అప్రమత్తమైంది. పిడుగులు పడే ప్రమాదం ఉండడంతో ఎవరూ చెట్ల కిందకు వెళ్లవద్దని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను తాగవద్దని హెచ్చరించింది. అలాగే, శిథిలావస్థలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలని, అత్యవసరమైతే 100కి డయల్ చేయాలని కోరింది. ఇకపోతే హైదరాబాద్‌లో భారీ వర్షం, ఈదురు గాలులతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చాలా చోట్ల ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు ఏర్పడడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి నుంచే జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సిటీ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ ఎస్.ఏ.ఎం రిజ్వి, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. భారీ వర్షాలు, ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన చేయూతను అందించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

# కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణకు శాపం

**మొదటిపేజీ తరువాయి..**

నుంచి కాంగ్రెస్ అత్యధిక పార్లమెంట్ సీట్లు గెల్చుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదన్నారు. ఆ పార్టీని ప్రజలు మర్చి పోయారని, అవితి వరకే గుర్తు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్ ఆదేశాల మేరకు గ్రామాల్లోకి వెళ్లి ప్రతీ ఇంటిని, ప్రతీ పౌరుడుని కదిలిస్తున్నామని ఆయన చెప్పారు. గత పదేళ్ల కేసీఆర్ పాలన దారిద్రపు పాలనని షబ్బీర్ అభివర్ణించారు. తెలంగాణకు కాపలా కుక్కగా ఉంటానన్న కేసీఆర్ అధికారాన్ని అడ్డుపెట్టు కుని దోచుకున్నారని మండిపడ్డారు. ఎంపీ కవిత భర్త పై అనేక వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఉన్నాయని మధుయాష్కీ చెప్పారు. కవిత లిక్కర్ కేసుపై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు.

కవిత,ఆమె భర్త పేరుపై ఉన్న ఆస్తులు ఎంతని ప్రశ్నించారు. అలాగే కవిత అపార్ట్ మెంట్ నుంచి కోట్ల విలువ చేసే విల్లాలోకి ఎలా మారారని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్ ఇందుకు నిదర్శనమని అన్నారు. ఏ వ్యాపారాలు చేయకుండా ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించారో కేసీఆర్ కూతురు కవిత చెప్పాలని డిమాండ్ చేశారు. మియాపూర్ భూ కుంభకోణం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారని, దాని వెనకాల కేసీఆర్ అండ్ ఫ్యామిలీ ఉండొచ్చని మధుయాష్కీ ఆరోపించారు. మతం పేరుతో ప్రధాని మోడీ దేశాన్ని విభజిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు ఔటర్, పేపర్ లీకేజీ అవినీతి కుంభకోణం పై కేసీఆర్ చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ కుంభకోణంపై కేటీఅర్ ఎందుకు నైతిక బాధ్యత వహించలేదని విమర్శించారు. ఎంతమంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు వచ్చాయో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. అసెంబ్లీ లాగే పార్లమెంటులోనూ కాంగ్రెస్ మవా చాటుతుందన్నారు.

# కాంతించని 'అరుణ' కిరణాలు!!

**మొదటిపేజీ తరువాయి..**

కోతలతో కొంత మంది నాయకులు తలలు పట్టుకుంటున్నారు.

**బరిలో ముగ్గురు వున్నా పోటి ఇద్దరిమధ్యనే**

ప్రధాన పార్టీలైన బీ.అర్.ఎస్, కాంగ్రెస్, బిజేపి మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటాపోటీగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో, గ్రామాలలో తెలంగాణ అస్తిత్వం, అభివృద్ధి, స్థానిక ప్రయోజనాలకే పెద్దపీట వేస్తూన్నారు. రాములవారి అక్షింతలు ఇంటింటికి చేర్చి ఓట్లు అడుగుతున్న నమ్మే పరిస్థితిలు లేవనే విమర్శలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు రాజ్యాంగ సవరణ, సవరిస్తే తమ హక్కులు హరించుకు పోతాయనే అనుమానంతో పాటు రిజర్వేషన్ల ఎత్తివేతతో ఇన్నేళ్లు ఫలాలు అనుభవించిన వారు బిజెపి పార్టీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర సాధకులు, రెండు పర్యాలు ముఖ్యమంత్రిగా గెలిచిన కేసీఆర్ బస్సు యాత్రతో ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ ఊపందుకుంది. కేసిఆర్ బస్సు యాత్రకు రెండు పార్టీల ముఖ్య నాయకులు నిర్వహించిన కార్నర్ మీటింగ్ లకు కలిపి వచ్చిన జనం కంటే ఎక్కువ గానే వచ్చారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొంది ఎన్నికల భరిలో నిలువగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ రెండు పార్టీ ల మధ్యనే గట్టి పోటీ ఉందని రాజకీయ పరిజ్ఞానం కలిగిన చాలామంది అంటున్నారు.



# కాంగ్రెస్‌ను సాఫ్ చేద్దాం



**మొదటిపేజీ తరువాయి..**

మిగిలిన 4 విడతల్లోనూ బీజేపీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను.. గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్ విజయం ముందే ఖరారైందన్నారు. కరీంనగర్‌లో ఎవరికీ



తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ బరిలోకి దింపిందన్నారు. ఉదయం10 గంటలకు ఇంత పెద్ద సభ గుజరాత్‌లో కూడా సాధ్యం కాదని మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి కరీంనగర్‌లో ఖాయమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభావం కరీంనగర్‌లో మచ్చుకైనా కనిపించట్లేదన్నారు.

**బీజేపీకి నేషన్ ఫస్ట్ అయితే..**

మీ ఓటు వల్లే ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థికవ్యవస్థగా దేశాన్ని తీర్చిదిద్దా. పదేళ్లలో నా పనితీరు మీరు చూశారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం. బీజేపీకి నేషన్ ఫస్ట్ అయితే.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఫ్యామిలీ ఫస్ట్. అవి రెండూ ఒక్కటే. ఆ రెండింటినీ అవినీతే కలుపుతోంది. తెలంగాణను కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నుంచి కాపాడాలి. వ్యవసాయ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించాం. టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశాం. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటున్నాం. కుటుంబం వల్ల, కుటుంబం చేత, కుటుంబం కోసం.. నినాదంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయి. తెలంగాణ ప్రజల స్వప్నాన్ని రెండు పార్టీలు కాలరాశాయి. మాజీ ప్రధాని పీవీని కాంగ్రెస్ పార్టీ అవమానించింది. పీవీ పార్థివదేహాన్ని కాంగ్రెస్ తన ఆఫీస్‌లోకి కూడా అనుమతించలేదు. పీవీకి మా ప్రభుత్వం భారతరత్న ప్రదానం చేసింది. పీవీ కుటుంబంలోని రెండు, మూడు తరాలతో సుదీర్ఘంగా మాట్లాడా. పీవీ గొప్పతనాన్ని తెలుసుకున్నా.

**అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్ ఎంత తీసుకుంది?**

అవినీతి అనేది కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో కనిపించే ఉమ్మడి లక్షణం. కాంగ్రెస్‌పై ఓటుకు నోటు ఆరోపణలు బీఆర్ఎస్ చేసింది. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేయలేకపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం స్కాంపై.. చర్యలు తీసుకోవట్లేదు. అవినీతి సిండికేట్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ భాగస్వాములు. ఆర్ఆర్ ట్యాక్స్ అంటే తెలంగాణలో ప్రతిఒక్కరికీ తెలుసు. వసూళ్లలో ఆర్ఆర్ఆర్ సినిమాను ఆర్ఆర్ ట్యాక్స్ మించిపోయింది. ఆర్ఆర్ఆర్ సినిమా వెయ్యి కోట్లు సాధిస్తే.. ఆర్ఆర్ మాత్రం కొన్ని రోజుల్లోనే వెయ్యి కోట్లు దాటేసింది. ఆర్ఆర్ నుంచి తెలంగాణను విముక్తి చేయాలి. అంబానీ, అదానీని ఇన్నాళ్లు విమర్శించిన కాంగ్రెస్.. ఇప్పుడు ఆపేసింది. అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్ ఎంత తీసుకుంది? ఈ గుట్టల కొద్దీ డబ్బు గురించి కాంగ్రెస్ సమాధానం చెప్పాలి. హైదరాబాద్‌లో ఎంఐఎంను గెలిపించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పని చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాలు ఓబీసీలకు నష్టం. వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లు లాక్కొని ముస్లింలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది. మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అడ్డుపడుతోంది.

## ప్రమాదవశాత్తు సిఎంగా
# రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**



రేవంత్ రెడ్డి పార్టీ గాడిద గుడ్డు పార్టీయా? ఆయన గుర్తు గాడిద గుడ్డా? అని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని సెటైర్ వేశారు. బీజేపీ రిజర్వేషన్లను తీసేస్తుందని జరుగుతున్న ప్రచారంపై కూడా కిషన్‌రెడ్డి స్పందించారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లను ఎవరూ తొలగించలేరని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను తొలగించబోమని ప్రధాని మోదీ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తుందని ధ్వజమెత్తారు. బీజేపీని.. కురే కురే బీజేపీ అని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్లపై కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ చిల్లర గాడు! అన్ని చిల్లర మాటలు మాట్లాడుతారని అని మాస్ సెటైర్లు విసిరారు. కేటీఆర్ పేరు కూడా ఉచ్చరించడం కూడా తనకు ఇష్టం ఉండదని.. అందుకే ఎప్పుడూ ఆయన పేరు ప్రస్తావించనని అన్నారు. కేటీఆర్ కామెంట్లపై తాను స్పందించనని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఖండిస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ లబ్దిదారులే బీజేపీపై విశ్వాసంతో మద్దతు పలుకుతున్నారని చెప్పారు.కాంగ్రెస్ 'రిజర్వేషన్' ప్రచారం ఫెయిల్ అయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది బాధ్యతారాహిత్యమైన విమర్శ అని కొట్టిపారేశారు. వెనుకబడిన వర్గాలనుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చారని.. రిజర్వేషన్లు తొలగించరనే విశ్వాసం ప్రజల్లో ఉందని చెప్పు కొచ్చారు. బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తారని చెప్పారు. దేశం, రాష్ట్రంలోఅత్యధిక స్థానాలు బీజేపీ గెలువబోతోందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ పట్ల విపక్షాలు చేస్తున్న వ్యతిరేక ప్రచారం తమకు అంత సానుకూలంగా మారుతోందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు అవకాశం ఇచ్చారని అన్నారు. అంతకుముందు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉందని అన్నారు. ఈసారి మెజార్టీ ఓట్లు, సీట్లు బీజేపీకే వేయాలని నిశ్చయించుకున్నారని చెప్పుకొచ్చారు.ఇది చూసి కాంగ్రెస్ పార్టీలో కలవరం పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాల్లో ఈ అసహనం కనబడుతోందన్నారు. బీజేపీ ప్రచారానికి ఊరూరా అద్భుతమైన స్పందన వస్తోందని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి.. బీజేపీకే తమ ఓటని చెబుతున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉత్తరాది రైతులు మోడీ మెడలువంచారు

**మొదటిపేజీ తరువాయి..**

2019లో రాజ్‌నాథ్‌సింగ్‌ను తీసుకొచ్చి పసుపుబోర్డుపై ప్రకటన చేయించిన అర్వింద్, ఇప్పుడు మోదీని తీసుకొచ్చి మళ్లీ అదే మాట చెప్పించారని ఎద్దేవా చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా మోదీ ఇలాగే హామీ ఇచ్చి కాలయాపన చేస్తారా అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డిని గెలిపిస్తే ఆర్మూర్‌ను అభివృద్ధిపథంలో ముందుం చుతానని హామీ ఇచ్చారు. చక్కెర కర్మాగారం తెరిపించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, రూ.42 కోట్ల బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేశామని సీఎం తెలిపారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి...చెప్పిన అబద్దాన్నే



మోదీ మళ్లీ చెబుతున్నారని ఫైర్ అయ్యారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని అన్నారు. బీజేపీ అభ్యర్థికి అహంకారం ఎక్కువని ఫైర్ అయ్యారు. రైతు కష్టమేమిటో జీవన్ రెడ్డికి తెలుసన్నారు. పోరాటపటిమ ఉన్నవాళ్లు ఆర్మూర్ రైతులని అన్నారు. 69 లక్షల మంది రైతులకు రైతుభరోసా ఇచ్చామని తెలిపారు. పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. హరీశ్ రాజీనామాను జేబులో పెట్టుకోవాలని సిద్ధిపేటకు ఆయన పీడను వదిలిస్తానని చెప్పారు. నల్లా చట్టాలపై మోదీ మెడలు వంచిన చరిత్ర రైతులదని అన్నారు. కోడ్ ముగిసిన వెంటనే చక్కెర రైతులను ఆదుకుంటామని చెప్పారు. కేసీఆర్ సవాళ్ల పైన నిలబడే వ్యక్తేనా అని ప్రశ్నించారు. అమరవీరుల స్థుపం కాడ కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని అన్నారు. ఆర్మూర్ కు మున్సిపల్ కార్యాలయానికి రూ, 16 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఒక్క అవకాశం జీవన్ రెడ్డికి ఇవ్వండని కోరారు. పసుపు బోర్డు రావాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## వచ్చే పదేళ్లు సిఎంగా రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**

నిర్వహించాన మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుంది అనుకున్నామని.. కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని మేం గుర్తించలేదని కోమటిరెడ్డి అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందన్నారు. తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని ఫుట్ బాల్ ఆడుకుంటానన్న తలసాని మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం రూం నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదని అన్నారు. కవిత వల్ల మన పరువు పోయిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలువదన్నారు. జూన్ 4 తర్వాత తెలంగాణ భవన్ క్లోజ్ అవుతుందన్నారు. . కేసీఆర్ సచ్చిన పాములాంటోడన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో వచ్చేది లేదు.. సచ్చేది లేదని మంత్రి అన్నారు. ఈ ఎన్నికలు ఎంతో చాలా కీలకమన్నారు. రాముడి పేరు మీద బీజేపీ రాజకీయం చేస్తోందని విమర్శించారు. పదేండ్లు ప్రధానిగా ఉండి.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుక్కునే పరిస్థితి వచ్చిందని మోడీకి పట్టిందని ఎద్దేవా చేశారు. రిజర్వేషన్లపై మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ÷రైయ్యారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ నాయకులు మత కలహాలు రేపుతున్నారని మండిపడ్డారు. ఓట్ల కోసం బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల ముచ్చట ఏమైందని ప్రశ్నించారు. జీఎస్టీ పేరుతో భారీ మోసం జరుగుతుందని చెప్పారు. అంబానీ, అదానీ చేతుల్లోనే దేశ సంపద ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 14 నుంచి 15 సీట్లు గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. మూడోసారి మోదీ ప్రధాని అయితే దేశంలో ఇక ఎన్నికలు ఉండవన్నారు. మన దేశంలోనూ రష్యా, చైనా తరహా పాలన వస్తుందని సంచలన ఆరోపణలు చేశారు. రాజ్యాంగాన్ని మార్చి వాళ్లే పాలకులుగా ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 25 కోట్ల మంది ముస్లింల రిజర్వేషన్లు తీసేస్తామని ఎలా అంటారని బీజేపీకి కౌంటర్ వేశారు. వాళ్లంతా రోడ్ల మీదకు వస్తే ఏం జరుగుతుందో తెలుసా అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ శకం ముగిసిపోయిందని.. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 17 స్థానాలకుగానూ 14 సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ లక్ష్యం 15 స్థానాల్లో విజయం సాధించడమని, అయితే 14 స్థానాల్లో గెలుస్తామన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. జూన్ 5 తరువాత దేశంలో చాలా మార్పులు వస్తాయన్నారు.

## కాంగ్రెస్‌కు ఉగ్రవాద సంస్థల మద్దతు

**మొదటిపేజీ తరువాయి..**

మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికలు బీజేపీకి, టెర్రరిస్టులకు మధ్య జరుగుతున్నాయనే సందేహాలు కలుగుతున్నాయని ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. నిషేధిత సంస్థ సిమిపై 15 టెర్రరిస్ట్ కేసులు కూడా ఉన్నాయని వెల్లడించారు. పీఎఫ్ఐ, సిమికి కాంగ్రెస్ మాతృసంస్థగా మారిందని విమర్శించారు. ఆ రెండు సంస్థలు కూడా కాంగ్రెస్‌కు ఫండింగ్ చేస్తున్నాయని ఆరోపించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని ఆ సంస్థలే కంట్రోల్ చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల పీఎఫ్ఐకి అడ్డాగా, బోధన్ నకిలీ పాస్‌పోర్టులకు అడ్డాగా మారిందని అన్నారు. ఇలాంటి వారపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ కూటమిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ సకల అవలక్షణాలు కూడా వస్తాయని అన్నారు. కేవలం కుటుంబ పాలనే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోందని మండిపడ్డారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967